AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 169 | మంగళవారం 13, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# జల జగడం

- కృష్ణా ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితుల్లో కేఆర్ఎంబీకి అప్పగించేది లేదు
- రాష్ట్ర ప్రజలకు అపోహలు కలిగేలా కొందరు మాట్లాడుతున్నారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో

కృష్ణా ప్రాజెక్టులను ఎట్టిపరిస్థితుల్లో కేఆర్ఎంబీకి అప్పగించేంది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. షరతులు అంగీకరించకుండా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి ఇవ్వమని తెలిపారు. కృష్ణానది ప్రాజెక్టులు, కేఆర్ఎంబీ సంబంధిత అంశాలపై అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రాజెక్టులపై ఎమ్మెల్యేలకు వివరిస్తున్నారు. జలదోపిడీని అడ్డుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వెల్లడించారు.






## సభలో చర్చకు రాకుండా కేసీఆర్ అవమానించారు: సీఎం రేవంత్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖపై ముఖ్యమైన చర్చ జరుగుతుంటే సభకు రాకుండా మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని అవమానించారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రతిపక్ష నేతగా సభకు రాకుండా ఫాం హౌజ్ లో దాచుకున్నారని విమర్శించారు. మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలకు కృష్ణాజలాలే ప్రాణ ప్రదాయిని అన్నారు. సభకు వచ్చి వాస్తవాలు ప్రజలకు చెప్పే బాధ్యత కేసీఆర్ కు లేదా అని ప్రశ్నించారు.

## నిరుద్యోగులకు శుభవార్త..

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ఉద్యోగాలకు వయోపరిమితిని మరో రెండేండ్లు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతమున్న గరిష్ఠ వయోపరిమితిని 44 ఏండ్ల నుంచి 46 ఏండ్లకు పెంచింది. అయితే యూనిఫామ్ సర్వీసులకు దీనిని నుంచి మినహాయింపునిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవో విడుదల చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో ఉద్యోగాల భర్తీ కూడా ఒకటి. తాజాగా ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ప్రస్తావించక పోవడం గమనార్హం.

## హరీశ్‌రావు వర్సెస్ కోమటిరెడ్డి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :



కృష్ణా ప్రాజెక్టులపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. హరీశ్‌రావు వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాను మోసం చేసినందునే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను ఓడించారని చెప్పారు. ఏపీ అసెంబ్లీలో జగన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ వినలేదా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎం చెప్పిన తర్వాత కూడా తామే తప్పు చేసినట్లు మాట్లాడితే ఎలా? అని నిలదీశారు. కేసీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి తమ జిల్లాను మోసం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పుణ్యమాని వ్యవసాయం సంగతి అటుంచితే.. తాగునీటికీ ఇబ్బందులు తప్పడం లేదన్నారు. జగదీశ్‌రెడ్డికి ముఖం చెల్లకే నేడు సభకు రాలేదన్నారు. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ కోరాలన్నారు.



## ఆ దాడులను అరికట్టండి..

కేరళ సీఎంకు రాహుల్‌గాంధీ లేఖ

వార్త 2లో



## బలపరీక్షలో నెగ్గిన నితీష్ సర్కార్

వార్త 2లో



## ప్రతిపక్ష హోదాలో బీఆర్ఎస్ తొలి విజయం..

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

ప్రతిపక్ష హోదాలో బీఆర్ఎస్ పార్టీ మొదటి విజయం సాధించందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికర ట్వీట్ చేసారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేఆర్ఎంబీకి అప్పగించలేమంటూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న తీర్మానం బీఆర్ఎస్ సాధించిన విజయమని వ్యాఖ్యానించారు.

వార్త 2లో



## కేసీఆర్‌పై భట్టి విక్రమార్క ఫైర్

వార్త 2లో



వార్త 2లో

## కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ఎన్నికల కమిటీ సమావేశం..

## దేశంలో మరోసారి బీజేపీ ప్రభంజనం ఖాయం

నిజామాబాద్,అక్షిత ప్రతినిధి :

దేశంలో మరోసారి బీజేపీ ప్రభంజనం ఖాయమని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. సోమవారం బోధన్‌లో గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ... దేశ సంస్కృతి సాంప్రదాయాలను బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. గతంలో మందిరాల్లో మసీదులు, దర్గాలను నిర్మించిన పట్టించుకోలేదన్నారు. సెక్యులర్ పార్టీల వల్ల హిందూ సమాజం ఇబ్బంది పడిందని అన్నారు. హిందూ సంప్రదాయాన్ని కాంగ్రెస్ తొక్కి పెట్టడంతో దేశంలో ఆ పార్టీ కనుమరుగయిందని చెప్పారు. 500 ఏళ్ల ప్రజల ఆకాంక్షలను మోదీ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. అయోధ్య రామాలయం దేశ ప్రజల చిరకాల కోరికను బీజేపీ సాధించిందని చెప్పారు.





## హరీష్ కాంగ్రెస్‌లోకి వస్తే ఆ పదవి ఇస్తాం..

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్

వార్త 2లో

# జల జగడం

## బలపరీక్షలో నెగ్గిన నితీష్ సర్కార్

**బీహార్, అక్షిత ప్రతినిధి :**

బీహార్ అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో నితీష్‌కుమార్ సర్కార్ విజయం సాధించింది. అసెంబ్లీలో జరిగిన ఫ్లోర్ టెస్ట్‌లో సీఎం నితీశ్ కుమార్‌కు 129 మంది ఎమ్మెల్యేలు మద్దతుగా నిలిచారు. దీంతో ఆయన బలపరీక్షలో సునాయసంగా గట్టెక్కేశారు. మరోవైపు అసెంబ్లీ నుంచి విపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. అంతకముందు ఆర్జేడీకి మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలందరినీ హైదరాబాద్‌లో ఉంచారు. జేడీయూకు చెందిన కొంత మంది ఎమ్మెల్యేలు నితీష్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తారేమోనని ప్రచారం జరిగింది. కానీ మొత్తానికి నితీష్ కుమార్ ఫ్లోర్ టెస్ట్‌లో నెగ్గారు. ఇటీవలే ఆయన ఎన్డీఏ కూటమిలో చేరారు. బీజేపీ ఎమ్మెల్యేలంతా నితీష్‌కు మద్దతుగా నిలవడంతో బలపరీక్షలో విక్టరీ సాధించారు. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలున్నాయి. మ్యాజిక్ ఫిగర్‌కి 122 సీట్లు ఉండాలి. నితీష్ వర్గం కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. దీంతో సభలో ఉన్న 129 మంది ఎమ్మెల్యేలంతా నితీష్‌కు మద్దతుగా ఓటు వేశారు. దీంతో అవిశ్వాస తీర్మానంలో నితీష్ సర్కార్ సునాయసంగా గట్టెక్కేసింది.

## కేసీఆర్‌పై భట్టి విక్రమార్క ఫైర్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీకి రాని వ్యక్తి నల్గొండలో సభకు వెళ్తరా? అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. సోమవారం అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా మల్లు భట్టి మాట్లాడారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చించి, తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిద్దామనుకుంటే%ూ% ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాలేదని విమర్శించారు. అసెంబ్లీకి రాని వ్యక్తి రేపు సభకు వెళ్తరా? అని ఎద్దేవా చేశారు. ఈఎన్సీ మురళీధరరావును బీఆర్ఎస్ తమకు అనుకూలంగా మాట్లాడించిందని ఆరోపించారు. రిటైర్ అయినప్పటికీ అతనిని పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిందని విమర్శించారు. కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో బీఆర్ఎస్ ఏజెంట్లు చాలామంది ఉన్నారనిారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రతిపక్ష హొూదాలో బీఆర్ఎస్ తొలి విజయం..

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ప్రతిపక్ష హొూదాలో బీఆర్ఎస్ పార్టీ మ్నొదటి విజయం సాధించందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికర ట్వీట్ చేసారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేఆర్ఎంబీకి అప్పగించలేమంటూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న తీర్మానం బీఆర్ఎస్ సాధించిన విజయమని వ్యాఖ్యానించారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా (ఫిబ్రవరి 13న) నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన 'ఛలో నల్గొండ' సభ సృష్టించిన ఒత్తిడి కారణంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించలేమంటూ కాంగ్రెస్ పార్టీ నేడు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టనుందని ఆయన ట్వీట్‌లో ప్రస్తావించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ సాధించిన తొలి విజయం ఇదేనని అన్నారు. కాగా, ఆయన ట్వీట్ చేసిన కాసేపటికే.. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించబోమని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ మేరకు జల వనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీ ప్రకటిం చారు. షరతులు అంగీకరించకుండా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణకు దక్కాల్సిన వాటా కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇక ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్ష సభ్యుడు హరీష్ రావు హర్షం వ్యక్తం చేసారు. ఇది ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ విజయమని అన్నారు. రేపటి నల్గొండ సభకు బయపడి ప్రభుత్వం వెనక్కి తగ్గిందని హరీష్ అన్నారు.

## కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ఎన్నికల కమిటీ సమావేశం..

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సన్నాహకాలు ప్రారంభించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల కమిటీ బీజేపీ కార్యాలయంలో సమావేశం అయింది. ఈ భేటీలో కిషన్‌రెడ్డితోపాటు లక్ష్మణ్, డీకే అరుణ, జితేందర్ రెడ్డి, మురళీధరరావు, ఈటల రాజేందర్, ఇన్చార్జ్ అరవింద్ మీనన్ తదితరులు సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల కమిటీ ఒక్కో స్థానం నుంచి మూడు పేర్లు అధిష్ఠానానికి పంపనుంది. కాగా ఇప్పటికే ఒకసారి ఢిల్లీలో బీజేపీ ఎన్నికల కమిటీ సమావేశమైంది. సిట్టింగ్ స్థానలపై స్పష్టతకు వచ్చింది.సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, కరీంనగర్.. బండి సంజయ్, నిజామాబాద్.. ధర్మపురి అరవింద్, చేవెళ్ల.. కొండా విశ్వేశ్వరరెడ్డి, భువనగిరి.. బూర నర్సయ్య గౌడ్ పేర్లు దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈటల రాజేందర్ ఎక్కడ నుంచి పోటీచేయాలనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మల్కాజ్‌గిరి స్థానం నుంచి పోటీకి ఆయన ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. అయితే మెదక్ లేదా జహీరాబాద్ నుంచి పోటీ చేయాలని ఈటలకు బీజేపీ నాయకత్వం సూచిస్తోంది. మల్కాజ్‌గిరి సీటు చాడా సురేష్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, పన్నాల హరీష్ రెడ్డి, మల్కా కొమరయ్య, మురళీదరరావు ఆశిస్తున్నారు.మరోవైపు మహబూబ్‌నగర్ సీటు కోసం డీకే అరుణ, జితేందర్ రెడ్డి, శాంతికుమార్ పోటీపడుతు న్నారు. నగర్ లోక్ సభ స్థానం కోసం పార్టీలో ఉన్న ముఖ్యనేతల మధ్య పోటీ నెలకొంది. ఖమ్మం టికెట్ రేసులో ఈవీ రమేష్, గల్లా సత్యనారాయణ, రంగా కిరణ్, వాసుదేవరావులు ఉన్నారు. బలమైన అభ్యర్థులు లేని చోట చేరికలను ప్రోత్సాహించాలని బీజేపీ నిర్ణయించింది.

## ఆ దాడులను అరికట్టండి..

### కేరళ సీఎంకు రాహుల్‌గాంధీ లేఖ

**కేరళ,అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రం వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంలోని పయ్యంపల్లిలో అజీష్ పినాచియిల్ అనే వ్యక్తిని అడవి ఏనుగు దాడి చేసి చంపింది. కొన్ని రోజుల క్రితమే నియోజకవర్గంలో మరో వ్యక్తి కూడా అడవి మృగం దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో ఇలాంటి ఘటనలను అరికట్టాలని కోరుతూ వాయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కేరళ సీఎం పనిరయి విజయన్‌కు లేఖ రాశారు.మృతుడు అజీశ్ సంపాదన మీదనే అతని కుంటుంబం ఆధారపడి జీవనం గడుపుతున్నదని, అతనికి అనారోగ్యంతో మంచం పట్టిన తల్లి ఉన్నదని, వారి కుటుంబ పరిస్థితి నా హృదయాన్ని కలచి వేస్తున్నదని రాహుల్‌గాంధీ కేరళ సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన నియోజకవర్గంలో తరచూ జనంపై అడవి జంతువులు దాడులు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా అడవి మృగాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు ఇస్తున్న పరిహారం చాలా తక్కువగా ఉన్నదని, దాన్ని పెంచాలని రాహుల్‌గాంధీ తన లేఖలో డిమాండ్ చేశారు.

## కృష్ణా ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితుల్లో కేఆర్ఎంబీకి అప్పగించేదిలేదు

### రాష్ట్ర ప్రజలకు అపోహలు కలిగేలా కొందరు మాట్లాడుతున్నారు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**



కృష్ణా ప్రాజెక్టులను ఎట్టిపరిస్థితుల్లో కేఆర్ఎంబీకి అప్పగించేంది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. షరతులు అంగీకరించకుండా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి ఇవ్వమని తెలిపారు. కృష్ణానది ప్రాజెక్టులు, కేఆర్ఎంబీ సంబంధిత అంశాలపై అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రాజెక్టులపై ఎమ్మెల్యేలకు వివరిస్తున్నారు. జలదోపిడీని అడ్డుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వెల్లడించారు. ఎన్నికల రోజున ఏపీ ప్రభుత్వం నాగార్జునసాగర్‌పైకి పోలీసులను పంపిం దని, రోజులకు 3 టీఎంసీల చొప్పున నీటిని అక్రమంగా తలరిం చుకుపోయిందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ షరతులకు అంగీకరిం చకుండా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు అపోహలు కలిగేలా కొందరు మాట్లాడుతున్నారని విమర్శించారు. బచావత్ ట్రిబ్యునల్ ఎలాంటి నీటి కేటాయింపులు చేయలేదన్నారు. కృష్ణా జలాల్లో 70 శాతం హక్కు పొందేందుకు తెలంగాణకు అర్హత ఉందని చెప్పారు. 512 : 299 టీఎంసీల కేటాయింపును ఏపీ ప్రభుత్వం శాశ్వతం చేస్తున్నదని విమర్శించారు. 2020 మే 5న ఏపీ ప్రభుత్వం జీవో 203 జారీ చేసింది. దీనిద్వారా రోజుకు 3 టీఎంసీలు తరలించారని నిర్ణయించిందన్నారు. 797 అడుగుల వద్ద నీటి తరలింపునకు ఏపీ సర్కారు జీవో ఇచ్చిందని తెలిపారు. 1987లో పోతిరెడ్డిపాడు ద్వారా 11,150 క్యూసెక్కులు ఆంధ్రప్రదేశ్ తరలించేంది. 2005లో దాని సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కులకు పెంచారు. ప్రస్తుతం పోతిరెడ్డిపాడు సామర్థ్యం 92,592 క్యూసెక్కులకు పెంచుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే రోజుకు 8 టీఎంసీలు తరలిస్తుందని చెప్పారు. 2013లోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మొదలైనా.. ఇప్పటికీ పూర్తిచేయలేదని విమర్శించారు.

## పర్యావరణ హితంగా మేడారం జాతర...



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగాం జిల్లా బచ్చన్నపేట మండలంలోని కోడవటూర్ జిల్లా ప్రజ పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే దేవతలను గౌరవించే గిరిజన పండుగ సమ్మక్క సరలమ్మ జాతరను (మేడారం జాతర) పురస్కరించుకుని "నమూనా పర్యావరణ జిల్లా పరిషత్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పర్యావరణహితంగా మేడారం జాతరలో ప్లాస్టిక్ రహితంగా,ఘన వ్యర్థాలను నిర్దేశించిన ప్రాంతంలో వేయాలని,బయోటాయిలెట్స్ లను వినియోగించాలని,ఆ ప్రాంతంలోని నీటి వనరులను కలుషితం చేయకుండా చూడాలని,వాహిని రద్దీ తగ్గించేందుకు సురక్షితమైన ఆర్టిసి బస్సులోనే జాతరకు వెళ్లాలని విద్యార్థులచే తీర్మాణం చేయించినైనది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా మల్లిక, జెడ్పీ చైర్మన్ గా భవాని,సిఈఓగా వైష్ణవి, మినిస్టర్ సీతక్క గా కావేరి, మినిస్టర్ కొండ సురేఖ గా సౌమ్య, జెడ్పీటీసీ సభ్యులుగా ఎనిమిదవ తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.యాదగిరి, కార్యక్రమానిర్వాహణ చేసిన శ్రీమతి ఝాన్సీ లక్ష్మీబాయి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, జయశ్రీ, నరేష్,అపరంజీ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ డెప్యుటేషన్లను రద్దు చేయాలి



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే డెప్యుటేషన్ ల పేరిట ఇష్టారీతిన అక్రమంగా మార్చడాన్ని టి.యస్.యు.టి.ఎఫ్ అడవిదేవులపల్లి శాఖ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు.ఈ సందర్బంగా సోమవారం మండల కేద్రం లో ని అంశానికి సంబంధించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ కి టి.యస్.యు.టి.ఎఫ్ అడవిదేవులపల్లి మండల శాఖ పక్షాన మెమోరండం సమర్పించినారు. అడవిదేవులపల్లి( పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని కొత్తనందికొండ పాఠశాలకు, కొత్తనందికొండ నుండి ఒక ఉపాధ్యాయురాలిని %వీూూ% అడవిదేవులపల్లి పాఠశాలకు ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే డెప్యుటేషన్ వేయడం జరిగింది. మండలంలో ఉపాధ్యాయులను ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే డెప్యుటేషన్ ల పేరిట ఇష్టారీతిన అక్రమంగా మార్చడాన్ని టి.యస్.యు.టి.ఎఫ్ అడవిదేవులపల్లి శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది.అక్రమ డెప్యుటేషన్లను రద్దు చేయాలని కోరుకుంటుదని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.యస్.యు.టి.ఎఫ్ అడవిదేవులపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్ కుమార్, ఉపాధ్యక్షురాలు మునీశ్వరి,కాంప్లెక్స్ కన్వీనర్ సతీష్,సహదేవ, పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కలెక్టర్ కు పిర్యాదు...!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన సెల్ ఫోన్ టవర్ నిర్మణనాన్ని నిలిపివేయాలని జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్థులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు పిర్యాదు చేశారు.వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాము. మా భూములకు ప్రక్కనే సర్వేనెంబర్ 23 లో చీటకోడూరు గ్రామంలో సింగరి కొమురయ్య అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా సెల్ ఫోన్ టవర్ నిర్మాణం చేపట్టారు. దానివల్ల ప్రక్కన ఉండే మాకు రేడియేషన్ కారణంగా భవిష్యత్తులో అనారోగ్యం సంభవించి ప్రాణాలకు ముప్పు కలిగే అవకాశం ఉందని, టవర్ నిర్మాణం చేపట్టవద్దని, ప్రక్కనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం సుమారు యాభై మీటర్ల లోపు దూరంలో ఉన్నవి సెల్ టవర్ నిర్మాణం వల్ల విద్యార్థులకు కూడా ప్రమాదం పొంచి ఉన్నదని పేర్కొన్నారు. దాని ద్వార మా కుటుంబ సభ్యులకు కూడా ప్రాణాపాయం పొంచి ఉన్నదని కావున సెల్ ఫోన్ నిర్మాణం నిలిపివేసి నిబంధనల ఉల్లగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, సింగరి కొమురయ్య కుటుంబం వల్ల తమకు ప్రాణ రక్షణ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త మోహన్ రెడ్డి,కొత్త సుధాకర్ రెడ్డి, సాదం మధన్ మోహన్, కొత్త ప్రదీప్ రెడ్డి,కూకట్ల కుమార్, కూకట్ల మల్లయ్య, చంద్రయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజేఎఫ్) జనగామ జిల్లా అధ్యక్షుడిగా పాలమాకుల జితేందర్...! ప్రధాన కార్యదర్శిగా గూడూరు లెనిన్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజేఎఫ్) జనగామ జిల్లా నూతన అధ్యక్షుడిగా పలు దిన పత్రికలలో, వార పత్రికలలో, పక్ష పత్రికలలో, మాస పత్రికలలో పని చేసిన సీనియర్ రిపోర్టర్, సామాజిక నాయకుడు, ప్రస్తుతం మరో కిరణాలు దిన పత్రిక జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పని చేస్తున్న పాలమాకుల జితేందర్ ను, డిజేఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రజాజ్యోతి దిన పత్రిక జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పని చేస్తున్న గూడూరు లెనిన్ ను నియమిస్తూ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజేఎఫ్) జాతీయ గౌరవ అధ్యక్షుడు పి.విశ్వనాథ్, జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు మోటప లుకుల వెంకట్, యూసుఫుద్దీన్ ఖాద్రి, వడ్డేపల్లి హనుమంతు, డిజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మాసం రత్నాకర్ పటేల్, డిజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంతం యాదిరెడ్డి, ఉపాధ్య క్షులు కోలా శ్రీనివాస్, రామేశా చార్యులు, గొట్టే మనోహర్, డీజేఎఫ్ తెలంగాణా రాష్ట్ర డెస్క్ జర్నలిస్టుల అధ్యక్ష్యుడు బండ్రు శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా డిజేఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జితేందర్ మాట్లాడుతూ జిల్లా నెలకొన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కార కోసం కృషి చేశానని తెలిపారు. చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు, డిజిటల్ పత్రికలు, యూట్యూబ్ చానళ్ళు, షాటిలైట్ చానళ్ళు అనే తేడా లేకుండా అందరి ఐక్యతతో డిజేఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. తమ పై నమ్మక ంతో అప్పగిస్తూ నియమించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని కృతజ్ఞతలు తెలియజేశారు.

## హరీష్ కాంగ్రెస్‌లోకి వస్తే ఆ పదవి ఇస్తాం..

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్

**నల్గొండ,అక్షిత ప్రతినిధి :**

మాజీమంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశసంల్లో ముంచెత్తారు. హరీష్ రావును కాంగ్రెస్‌లోకి రమ్మని ఆహ్వానించారు. హరీష్ రావు బీఆర్ఎస్‌లో బాగా కష్టపడతారని కానీ ఆయనకు ఆ పార్టీలో భవిష్యత్ లేదని చెప్పారు. హరీష్ రైట్ పర్సన్ ఇన్ రాంగ్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్‌లోకి 26 మందిని తీసుకువస్తే హరీష్‌కు దేవాదాయ శాఖ ఇస్తామని అన్నారు. ఆయన కాంగ్రెస్‌లోకి వస్తే చేసిన పాపాలు కడుక్కోవచ్చని అన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ...బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, కడియం శ్రీహరి లాగా తాము జీ హుజూర్ బ్యాచ్ కాదన్నారు. వీరిద్దరూ కాంగ్రెస్‌ను చీల్చాలని గుంటకాడ నక్కల్లా ఎదురుచూస్తున్నారని ఆరోపించారు.

## గ్రామస్థాయి స్థాయి నుండి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలి...

### బండనగరం గ్రామ శాఖ అధ్యక్షునిగా ఇప్ప శ్రీధర్ రెడ్డి...

**జనగామ, రక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బండనాగారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఇప్ప శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఉజ్జగిరి పరశురాములు, మానేపల్లి భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా, మానేపల్లి బాబురాజు, కార్యదర్శులు గా ఇజ్జగిరి కరుణాకర్, బత్తిని రాములు, సోషల్ మీడియా ఇన్చార్జ్, ఇజ్జగిరి చంద్రశేఖర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మా కమిటీకి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులకు, మండల నాయకులకు, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని, రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో భారీ మెజార్టీ దిశగా అడుగులు వేస్తామని అన్నారు. అనంతరం లక్ష్మాపూర్ కాంగ్రెస్,గ్రామ శాఖ అధ్యక్షుడిగా చిలుక ప్రవీణ్, ఉపాధ్యక్షులుగాశివరాత్రి సిద్ధులు, నూకల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి కుమారస్వామి, నూకల ప్రభాకర్ రెడ్డి, బొడ్డు నాగయ్య తదితరుల కమిటీని ఎన్నుకో ఉన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు సీనియర్ జిల్లా నాయకులు, ఇజ్జగిరి,రాములు బత్తిని రాజలింగం,జంగిలి స్వామి, చల్ల రమేష్ రెడ్డి, మైపాల్ రెడ్డి, చల్ల సురేందర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,ఇజ్జగిరి చంద్రశేఖర్,మానేపల్లి బలరాం,నర్సింలు, సిద్ధిని నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులుకు శంకుస్థాపనలు...

**మేడ్చల్ ,అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది బహదూర్ పల్లిలోని 13వ వార్డులలో రూ.40 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, రూ.24 లక్షల వ్యయంతో సి.సి.రోడ్లు మరియు 15వ వార్డు వినాయక్ నగర్ కాలనీలో రూ.12 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్





తుడుం పద్మారావు స్థానిక కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా.మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు మరియు స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ,భారత్ కుమార్, సీనియర్ నాయకులు మైసిగారి వెంకటేష్, సగ్గిడి పద్మారావు, సగ్గిడి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, పాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు సగ్గిడి నర్సింగ్ రావు, చంద్రయ్య గుప్త, క్రిష్ణ, ఈశ్వర, సద్దం, సత్తయ్య, అనిల్, శ్రావణ్, క్రిష్ణ నీల, ఓం శ్రీకాంత్, శ్యామ్, వరాల రాము, పవన్, జగన్, వెంకటేష్, రాము నాయక్, మరియు స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మారని గీతా కార్మికుల బతుకులు

- తాడి చెట్టు నుండి కింద పడి పనస మల్లేష్ గౌడ్
- దిక్కు తోచని స్థితిలో కుటుంబ
- గాలికొదిలేసిన సేఫ్టీ మోకుల కథ
- మల్లేష్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వమే అదుకోవాలి
- సర్వాయి పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ డిమాండ్





నకిరేకల్ అక్షిత ప్రతినిధి

గీతా కార్మికుల బతుకులు మారకుండా, దిక్కు తోచని స్థితిలో పడి ఓ గౌడ కుటుంబం ఇబ్బంది పెడుతున్న ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే నల్లగొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, ఏనుగులదోరి గ్రామానికి చెందిన పనస మల్లేష్ గౌడ్ (36) తండ్రి మీనయ్య అనే గీత కార్మికుడు రోజూ వారీగా కుల వృత్తిలో భాగంగా ఈ నెల 3వ తేదీన, శనివారం రోజు మధ్యాహ్నం తాడి చెట్టు ఎక్కే క్రమంలో కాలు జారీ కింద పడటంతో రెండు కాళ్ళు విరిగి, శరీరంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నల్లగొండ జిల్లా కేంద్రంలోని నిమ్స్ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ ఆదివారం మల్లేష్ ను పరామర్శించి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుల వృత్తి పై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబం పెద్ద దిక్కుకు ఇలా కావడంతో కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడింది. మల్లేష్ కి ఇద్దరు కూతుర్లు, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి ప్రత్యూష, కొడుకు వెంకట్ నారాయణ పిల్లలు ఉన్నారు. మల్లేష్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటి ప్రభుత్వ, ప్రస్తుత ప్రభుత్వం గౌడుల సేఫ్టీ మోకుల కథ గాలికి వదిలేసి గౌడన్నల కుటుంబాల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని గౌడుల కుటుంబాలను ఆదుకోవాలని లేకుంటే తర్వాత జరిగే పరిణామాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల సత్తయ్య గౌడ్, బత్తుల గణేష్ గౌడ్, శిగ విష్ణు, సముద్రాల విష్ణు, పన్నల కృష్ణ, గుమ్మి గోపాల్, రమేష్, ముత్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఇన్స్ స్పెక్టర్లు











వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతన ఇన్స్ స్పెక్టర్లు గా బాధ్యతలు చేపట్టిన సుబేదారి, మడికొండ, మామూనూర్, ఏనుమాముల పోలీస్ స్టేషన్ల చెందిన ఇన్స్ స్పెక్టర్లు వాసుదేవ రావు, ప్రతాప్, రవికుమార్, కిషన్,శాయంపేట, నర్సంపేట రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు రంజిత్, శ్రీనివాస్ తో పాటు టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు గా బాధ్యతలు చెపట్టిన వేణు, వెంకటేశ్వర్లు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసు కొని పుష్పాగుచ్చాలు అందజేశారు.



# ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో బడ్జెట్ల రూపకల్పన





-అఖిల భారత విద్యాహక్కు వేదిక అధ్యక్షులు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్

-ఖమ్మంలో ఘనంగా ప్రారంభమైన టిపిటిఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

బ్రాహ్మణీయ లక్షణాలను పుణికి పుచ్చుకున్న మన విద్యారంగాన్ని ఇప్పటి పాలకులు కూడా కొనసాగిస్తూ ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో బడ్జెట్లు రూపొందిస్తున్నారని మహాసభల ముఖ్య అతిథి అఖిల భారత విద్యాహక్కు వేదిక అధ్యక్షులు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ అన్నారు.ఖమ్మం నయాబజార్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన తెలంగాణ ప్రోగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ద్వితీయ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం లేదని తరగతి గది అభ్యసనల్లో ఉపాధ్యాయుడే అంతిమ విధాన నిర్ణయకర్త అని ఆయన పిలుపునిచ్చారు.మౌలిక సదుపాయాలు వుండ వచ్చును కానీ వాటిని సాకుగా చూపో ఉపాధ్యాయుల సంకల్పబలం మాత్రమే విద్యలో అభివృద్ధి సాధించగవమని ఆయన అన్నారు.నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన నేల పై అన్ని వర్గాల పేద లకు సమాన విద్య అందించటంలో నిరంతరం పోరాటంలో మనం ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.యువతలో అభ్యుదయ శాస్త్రీయ ఆలోచనా విధానాలను పెంపొందించాలని ఆయన సూచించారు.రేపటి తరాలకు నూతన ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా మన బోధనలను అప్ డేట్ చేసుకోవాలన్నారు. ఎంతటి ఆధునిక సాంకేతిక విజ్ఞానమైనా ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం కాదని ఆయన అన్నారు. విజ్ఞాన శాస్త్రం పై విద్యార్థులకు అభ్యసనాసక్తి పెంపొందించాలని ఈ దిశగా మన పాఠశాలలను ముందుకు నడిపించాలని కోరారు. పాఠశాలలను ప్రయోగశాలలుగా మారుస్తూ కాలం చెల్లిన విద్యా విధానాలను కొనసాగించటం నష్టదాయకమని అన్నారు. పిఎం శ్రీ పథకం కింద కేవలం 1500 పాఠశాలలను ఎంపిక చేసి రైజింగ్ ఇండియ పేరిట పక్కదారి పట్టించారన్నారు. కుల మతాంతరాలు లేని జండర్ సమానత్వం బోధించే విద్య కోసం కృషి చేయాలన్నారు. పేద వర్గాల పిల్లలందరికీ సమాన విద్య అందేలా చూడాలన్నారు.ప్రతి పిల్లవాడికి తల్లి తొలి గురువు కావటం అవసరమని పిల్లవాడిలో చదవటం ఒక అలవాటుగా పెంపొందించేందుకు అవకాశమున్న మేరకు గ్రంథాలయాల ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందుకోసం జరిగే అన్ని రకాల విద్యా వంతుల ఉపాధ్యాయుల పోరాటాలకు అఖిల భారత విద్యా హక్కు వేదిక వెన్నుదన్నుగా వుంటుందని అన్నారు.అంతరాలు లేని విద్య అందరికీ విద్య అనే నినాదంతోనూతన సమాజంకోసం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నిరంతర పోరాటాల పథాన నడుస్తుందని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వైఅశోక్ కుమార్ అన్నారు.మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ.2,75,891 కోట్ల బడ్జెట్ లో విద్య కు రూ.21,389 కోట్లు కేటాయించారు.అది కేవలం బడ్జెట్ లో 7.75% గత సంవత్సరం కేటాయింపుల కన్నా కొంత మెరుగైనా నామ మాత్రంగానే కేటాయించారు.2022-23 లో విద్య కు కేటాయింపులు రూ.16,043 కోట్లు అయితే మొత్తం బడ్జెట్ రూ.2,45,257 కోట్లు (6.5% శాతం) కాగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 15% గా హామీ ఇచ్చారు. కానీ అందులో సగం మాత్రమే కేటాయించారు26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ప్రస్తావన లేకుండా రాబోయే ఇంటర్నేషనల్ స్కూళ్లకు రూ.500 కోట్లు కేటాయించడం శోచనీయమన్నారు.విశ్వ విద్యాలయాల అభివృద్ధి కోసం రూ.3000 కోట్లు కోరగా కేవలం రూ. 500 కోట్లు కేటాయించడంతో ఈ ప్రభుత్వం కూడా గత సర్కార్ కన్న మెరుగుగా ఆచరణ లేదు. ఆర్థిక అవరోధాలు అధిగమించి రాబోయే కాలంలో ఇచ్చిన హామీల మేరకు విద్యారంగం కోసం కనీసం 15% కేటాయిస్తారని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గా ఆశిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలుగా మారిన 317 జీవో కామన్ సర్వీస్ రూల్స్ టెంపరరొ కాంట్రాక్ట్ తదితర వెట్టిచాకిరీ విధానాలను రద్దు చేసి ఉపాధ్యాయ ఖాళీల నియమాకాలకు నోటిఫికేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు.వేర్వేరు మేనేజ్ మెంట్ల లో కులాల వారిగా వేర్వేరు పాలనా విధానాలతో నడుస్తున్న గురుకులాల్లో విద్యా విలువలను కాపాడాలని ఆయన కోరారు.విద్యను ప్రాధాన్యతా రంగంగా గుర్తించాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు సామాజిక సమస్యలపై రాజీ లేని పోరాటాలకు భావస్వారూప్యం వున్న ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఉమ్మడి వేదికలపై నుండి ఉపాధ్యాయులను చైతన్యపరచేందుకు టిపిటిఎఫ్ కృషిచేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రసాధనా పోరాటం ఆర్టిసి సమ్మె కోవిడ్ నిరోధానికి ప్రజలను చైతన్యపరిచే క్రమంలో టిపిటిఎఫ్ ఉపాధ్యాయులు చైతన్యశీల పోరాటాలలో పాల్గొన్నారని అశోక్ కుమార్ తెలిపారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగం ద్వారా పేదలకు అందే సమాన విద్య ను దూరం చేసే విధంగా ముందుకొచ్చిన నూతన విద్యా విధానం 2020 కి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు.రాజ్యాంగ విలువలను కాలరాసేందుకు ముందుకొచ్చిన నూతన విద్యా ముసాయిదా 2020 ని వ్యతిరేకించాలని ఏపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు కె. వేణుగోపాల్ కోరారు. నిర్దుష్టమైన వ్యవస్థను ప్రతిపాదించని ఎన్ ఓపి 2020 కొఠారీ కమీషన్ సిఫార్సులను ఖాతరు చేయకుండా ప్రత్యమ్నాయ బ్రాహ్మణీయ సాంప్రదాయ విధానాలను ప్రతిపాదించిందని అన్నారు.గత ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలను ముందుకు తీసుకు వెళ్ళాలని ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు రాములు సూచించారు.ఈ మహాసభల్లో టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను పై వడ్డీని మాఫీ చేయాలి. - మహేష్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

గత నాలుగు సంవత్సరాలు నుంచి కరోనా కారణంగా మధ్యతరగతి ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని సర్కిల్లో ఆస్తి పన్నుపై వడ్డీ నీ పూర్తిగా మాఫీ చేయవలసిందిగా కోరుతూ జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్ ను హాఫిజ్ పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ కలిసి వినతి పత్రం సమర్పించారు. కరోనా, లాక్ డౌన్ వల్ల ప్రజలు, పనుల్లేక, వ్యాపారాలు లేక అనేక ఇబ్బందులు పడ్డారని, వీరి ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని అధికారుల దృష్టికి తీసుకుపోయి, వడ్డీని మాఫీ చేసేవిదంగా చూడాలని వారు కోరారు.



## రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం

-భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా



ఖమ్మం/అక్షిత బ్యూరో :

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అన్యాయం చేసిందని బడ్జెట్ కేటాయింపులో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించారని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8% శాతం మాత్రమే నిధులు కేటాయించింది.నాడు తెలంగాణ ప్రభుత్వంలో కేటాయించిన బడ్జెట్ కంటే 1.31% మాత్రమే పెంచారని ఈ నిధులతో ప్రస్తుత ప్రభుత్వ విద్య మాత్రం అభివృద్ధి చెందదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రతి యూనివర్సిటీ అభివృద్ధి చేస్తామని చెప్పారు. అందులో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తా అని చెప్పారు.ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. యూనివర్సిటీలో అభివృద్ధి కోసం కేవలం 500 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు.దీనిద్వారా ఏ విధంగా అభివృద్ధి చేయగలరని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లలో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని హామీలను గుప్పించిందని 15% నిధులు బడ్జెట్లో కేటాయిస్తామని చెప్పి కేవలం 7.8% నిధులు మాత్రమే కేటాయించారు.రాష్ట్రంలో ఉన్న 11 యూనివర్సిటీలకు కనీస నిర్వహణకు ఈ బడ్జెట్లో కేటాయించిన నిధులు సరిపోవు ఒక్క ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి కోసమే 350 కోట్లపైన నిర్వాణకు అవసరం ఉన్నది. కాకతీయ యూనివర్సిటీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ తెలంగాణ యూనివర్సిటీ శాతవాహన యూనివర్సిటీ జేఎన్టీయూ హెచ్ ఆర్ట్స్ కాలేజీ మహిళా కాలేజీ యూనివర్సిటీ అగ్రికల్చర్ కాలేజీ యూనివర్సిటీ వెటర్నరీ కాలేజీ హార్టికల్చర్ కాలేజీ లకు నిధులు కేటాయింపులు లేవు.బాసర ఐటిఐ లో ఉన్న సమస్యలు అదేవిధంగా అభివృద్ధి కోసం నిధులు కేటాయింపు జరగలేదు.తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రచారంలో కేవలం ప్రచారంలో మాత్రమే వాడుకున్నారు.నాడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసిఆర్ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి రాష్ట్రాన్ని ఒక విజ్ఞాన సమాజంగా చేశారని ఆయన అన్నారు.నిధులు పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని తరపున డిమాండ్ చేశారు.

## బడ్జెట్ కేటాయింపులో విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు

- బీజేవైఎం మండల అధ్యక్షులు సతీష్



నాంపల్లి, అక్షిత న్యూస్:

ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేసే 30% నిధులు విద్యారంగానికి కేటాయించాలి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో విద్యా రంగంలోకి కేవలం 7.75% (21.389 కోట్లు) నిధులే కేటాయించడం విద్యారంగం పైన చిన్న చూపని యువమోర్చ మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా బడ్జెట్ కేటాయింపులో అతి తక్కువ బడ్జెట్ కేటాయించిన కారణంగా విద్యారంగం నిర్వీర్యమైందని.2014లో విద్యారంగానికి 11% నిధులు కేటాయించిన టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన కేవలం 6.5% తగ్గిందని ఈ విధంగా విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించడం వల్ల విద్యారంగం అభివృద్ధి చెందకుండా పూర్తిగా నిర్వీర్యమైన పరిస్థితి ఏర్పడింది. అనేకసార్లు విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం లో అయినా విద్యారంగానికి ప్రాధాన్యత దక్కుతుందని విద్యారంగానికి బడ్జెట్ ప్రభుత్వం కేటాయిస్తుందని ఆశపడిన విద్యార్థి లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరాశ మిలిగించిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమ మేనిఫెస్టోలో మొత్తం బడ్జెట్లో విద్య రంగానికి 15% బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చింది అంటే దాదాపు 40 వేల కోట్లు పైగా నిధులు కేటాయించాల్సింది.కానీ ఇప్పుడు మొట్టమొదటి బడ్జెట్లో కేవలం 7.5 శాతానికి తగ్గించడం ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల వున్నా నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తుందని మండిపడ్డారు.ప్రభుత్వం విద్య పైన ఎందుకు అంత చిన్న చూపు అని విద్యను అభివృద్ధి పథం వైపు నడిపించి పేద విద్యార్థులకు అండగా ఉండవలసిన ప్రభుత్వాలు ఈ విధంగా విద్యారంగం పైన చిన్నచూపు చూడడం ప్రభుత్వానికి ఏ విధంగా సమంజసం రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం అనేది సిగ్గుచేటు.ప్రభుత్వాలు విద్యార్థుల పక్షాన ఉండి విద్యార్థులకు న్యాయం చేస్తారా లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి విద్య రంగ పైన ఉన్న శ్రద్ధ ఏమిటో బడ్జెట్ కేటాయింపులోనే తేట తెల్లమయిందని ప్రభుత్వాలు మారుతున్న విద్యారంగ సమస్యలు తీరడం లేదు ఎలక్షన్ల ముందు ఇచ్చే హామీలు అమలుకు నోచుకోవడం లేదని బీజేవైఎం తీవ్రంగా ఖండిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు మేము విద్యకు ప్రధాన్యత ఇస్తామని విద్యాభివృద్ధికి సరిపడా బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఈ విధంగా సగానికి పరిమితం చేయడం సరికాదని ముఖ్యంగా విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యారంగం అభివృద్ధి చెందుతుందని ఆశతో నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని కానీ ప్రభుత్వం మాత్రం ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోకుండా విద్యార్థి లోకానికి నిరాశ మిగిల్చడం సరికాదుఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగం పైన దృష్టి సారించి బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని బీజేవైఎం డిమాండ్ చేస్తుందనిలేదంటే బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాము ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ పైన పునర్ ఆలోచన చేసి ఎక్కువ శాతం బడ్జెట్ విద్యారంగానికి కేటాయించాలి లేదంటే గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు.

## ఏనుమాముల సిఐ గా బాధ్యతలు చేపట్టిన కిషన్



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ఏనుమాముల పోలీస్ స్టేషన్ నూతన సిఐగా పి కిషన్ బాధ్యతలు చేపట్టారు ఈ మేరకు సోమవారం ఉదయం విధుల్లో చేరారు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన బృందంతో కలిసి బాధ్యతలు నిర్వర్తిస్తానన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# రాజ్యాంగ నిర్దేశానికి విరుద్ధం !

దేశంలో ఏకరూప పౌర స్మృతిని తెచ్చిన మొదటి రాష్ట్రంగా బిజెపి ఏలుబడిలోని ఉత్తరాఖండ్ నిలిచింది. మంగళవారం నాడు ఈ అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం, బుధవారం నాడు ఆమోదించేయడం%ొ%అంతా ఆగమేఘాల మీద జరిగిపోయింది! ఇందులోని అనేక అంశాలపై చర్చించాలని, సెలక్షన్ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు చేసిన విజ్ఞప్తిని పాలకపక్షం పెడచెవిన పెట్టింది. వాస్తవానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యుసిసిని తీసుకురావటానికి చాలా ఏళ్లుగా ప్రయత్నం చేస్తోంది. మతపరమైన ఎజెండాతో ముడిపడి ఉన్న మూడు అంశాలు దానికి తొలినుంచీ ఉన్నాయి. అవి :



అయోధ్య, జమ్ము కాశ్మీర్ స్వయంప్రతిపత్తికి సంబంధించిన 370 ఆర్టికల్ రద్దు, దేశంలో ఏకరూప పౌరస్మృతిని తేవడం. ఏకాభిప్రాయ సాధన కన్నా బలవంతపు రుద్దుడే తన బాణీగా పెట్టుకున్న బిజెపి, మొదటి రెంటినీ సాధించి, ఇప్పుడు యుసిసిపై దృష్టిని సారించింది.దేశంలోని ప్రజలందరికీ ఒకే రకమైన చట్టం ఉండాలని, కానీ, ముస్లిములకు వేరేగా ఉందని విద్వేషపూరిత ప్రచారాన్ని కాషాయ పరివారం కుమ్మరిస్తూ ఉంటుంది. వాస్తవానికి దేశంలో ఏ

పౌరుడికైనా నేరశిక్షాస్మృతి ఒక్కటే! కులంతో, మతంతో, లింగంతో, ప్రాంతంలో సంబంధం లేకుండా నేరస్తులు ఎవరికైనా ఒకే రకమైన శిక్షను విధించే ఉమ్మడి చట్టాలు ఉన్నాయి. అందులో ఏ మతానికీ, కులానికీ మినహాయింపులు ఉండవు. కానీ, వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం వంటి వ్యక్తిగత అంశాల్లో ఆయా తరగతుల నేపథ్యాలను, విశ్వాసాలను అనుసరించి 'పర్సనల్ లా'లు ఉన్నాయి. ఇవి ముస్లిములకు మాత్రమే కాదుబీ హిందువులకూ

వారి సంప్రదాయాలను బట్టి నిర్మితమయ్యాయి. వీటిపై రాజ్యాంగ నిర్మాణ సమయంలోనే విస్తారమైన చర్చ జరిగింది.

వ్యక్తుల విశ్వాసాల్లోకి, జీవిత సంబంధాల్లోకి రాజ్యం దూరకూడదని, బలవంతంగా 'ఒక మూస పద్ధతి'ని అమలు చేయకూడదని రాజ్యాంగ నిర్మాణకర్తలు అభిప్రాయపడ్డారు. యుసిసిని తేవటానికి ముందు ఆయా తరగతుల ప్రజల్లో ఆర్థిక, సామాజిక, లింగ సమానత్వాన్ని సాధించాలని, ఏకాభిప్రాయాన్ని నిర్మించాలని సూచించారు. కానీ, అటువంటి ప్రజాతంత్ర ప్రక్రియ ఏదీ చేపట్టకుండానే హడావిడిగా యుసిసిని ముందుకు తేవడం వెనుక ఉద్దేశం- మైనార్టీల పట్ల విద్వేషం రెచ్చగొట్టడం, మెజార్టీల ఓట్లను కొల్లగొట్టటం తప్ప మరొకటి కాదు.

2018లో మోడీ ప్రభుత్వం నియమించిన 21వ లా కమిషన్ రాజ్యాంగ కర్తల నిర్దేశానికి అనుగుణంగానే నివేదిక ఇచ్చింది. "ఐక్యంగా ఉండటానికి యుసిసి మాత్రమే పరిష్కారం కాదు.." అని పేర్కొంటూ- ఇప్పటికిప్పుడు దేశంలో ఏకరూప పౌరస్మృతిని అమలు చేయాల్సిన అవసరం లేదని తెలిపింది. అంతకన్నా ముందు ఏమేమి చేయాలో స్పష్టమైన సిఫార్సులు చేసింది. అయితే, ఆ సిఫార్సులు తమ లక్ష్యానికి భిన్నంగా ఉన్నాయి కాబట్టి, మోడీ ప్రభుత్వం వాటిని కాలం గడిచిపోయేదాకా మురగబెట్టి, తరువాత బుట్టదాఖలు చేసింది. యుసిసి అంశంపైనే 2020లో 22వ లా కమిషన్‌ని నియమించింది. ఆ కమిషన్ అధ్యయనం, అభిప్రాయ సేకరణ పనిలో ఉండగానే ఉత్తరాఖండ్ బిజెపి ప్రభుత్వం యుసిసిపై హడావిడి నిర్ణయం చేసింది !అందరినీ సమానంగా చూడ్డానికే ఈ చట్టమని వాక్రుచ్చుతున్న ఉత్తరాఖండ్ ప్రభుత్వం- తన పాలనలో దిగజారిన మహిళా హక్కులు, బాలల విద్య వంటి విషయాల గురించి సెలవిస్తే బాగుండేది! మానవ హక్కులు, ఆరోగ్యం, తలసరి ఆదాయం వంటి అనేక కొలమానాల్లో ఆ రాష్ట్రం దారుణంగా వెనకబడటానికి కారణం బిజెపి కాదా? దైనందిన జీవన సమస్యలను పరిష్కరించకుండా వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించటం, భావోద్వేగ అంశాల వైపు ఉసిగొల్పడం ఆ పార్టీ సహజ క్రీడ. ఇంకో రెండు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు రానున్న తరుణంలో నిరుద్యోగం, రైతాంగ సమస్యలు, ప్రభుత్వ రంగాన్ని అమ్మివేయడం, ప్రజలపై భారాలు వంటివి చర్చనీయాంశాలు కాకుండా చేయాలని మోడీ ప్రభుత్వం తలపోస్తోంది. ఈ వ్యూహంలో భాగంగా బిజెపి పాలిత రాష్ట్రాలు ఒక్కొక్కటి యుసిసిని తెర పైకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశ సమైక్యతకు, సమగ్రతకూ కీలకమైన బహుళత్వాన్ని నాశనం చేయాలని చూసే ఈ విద్వేష విన్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకొని, తగిన గుణపాఠం చెప్పాలి!

## ఆర్థిక మోసాలపై ఉక్కుపాదం

**1.4 లక్షల మొబైల్ నంబర్లు బ్లాక్**



న్యూఢిల్లీ,

ఆర్థిక మోసాలను అరికట్టడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 1.4 లక్షల మొబైల్ నంబర్లను బ్లాక్ చేసింది కేంద్ర ప్రభుత్వం. తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషి అధ్యక్షతన శుక్రవారం ఆర్థిక సేవల రంగంపై సైబర్ దాడులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఆర్థిక మోసాలు పాల్పడేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నారని, వీటిని అరికట్టడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్టు, ముఖ్యంగా పోలీసులు, బ్యాంకులు, ఆర్థిక సేవల సంస్థలతో కలిసి ప్రత్యేక ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసింది. బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపిన 35 లక్షల సంస్థలపై కూడా చర్యలు తీసుకున్నది. అలాగే ఇప్పటి వరకు 3.08 లక్షల సిమ్‌లను బ్లాక్ చేసిన కేంద్రం..500 మందిని అరెస్ట్ చేసింది.

## అదానీ చేతికి లాంకో విద్యుత్ ప్లాంట్

**రూ.4,101 కోట్లకు ఎస్సీఎల్టీ బిడ్ పొందిన అదానీ పవర్**

న్యూఢిల్లీ, : రుణభారంతో ఎస్సీఎల్టీ దివాలా ప్రక్రియలో ఉన్న లాంకో విద్యుత్ ప్లాంట్ బిడ్‌ను అదానీ గ్రూప్ చేజిక్కించుకుంది. తాజాగా జరిగిన బిడ్ వేలంలో ఈ ప్లాంట్‌ను అదానీ పవర్ రూ.4,101 కోట్లకు దక్కించుకున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. బిడ్స్‌ను సమర్పించిన మరో రెండు సంస్థలు రిలయన్స్ ఇండస్ట్రీస్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ)లు వేలంలో పాల్గొనకపోవడంతో అదానీ గ్రూప్‌ను విన్నింగ్ బిడ్డర్‌గా ప్రకటించారు. అమర్‌కంటక్ పవర్ కంపెనీ చత్తీస్‌ఘర్‌లో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నది. కంపెనీ లా ట్రిబ్యునల్ 2019 సెప్టెంబర్‌లో లాంకో అమర్‌కంటక్ పవర్‌ను దివాలా ప్రక్రియకు స్వీకరించగా, పలు కారణాలతో జాప్యం జరుగుతూ వచ్చింది. 2022లో వేదాంత గ్రూప్ అధినేత అనిల్ అగర్వాల్ రూ.3,000 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ, ఈ మొత్తం చాలా తక్కువంటూ రుణదాతలు తిరస్కరించారు.అటుతర్వాత పీఎఫ్‌సీ బిడ్డింగ్‌లో ఇచ్చిన రూ.3,020 కోట్ల ఆఫర్‌ను 95 శాతం మంది రుణదాతలు ఆమోదించినా, ఎస్సీఎల్టీ ఆ ప్రణాళికను ఆమోదించలేదు. అప్పట్లో రిలయన్స్, అదానీలు వేలంలో పాల్గొనలేదు. తాజా వేలంలో లాంకో ప్రాజెక్టును రుణదాతలు నిర్ణయించిన బేస్ ధరకే అదానీ పవర్ సొంతం చేసుకోవడం గమనార్హం.

# పేటీఎంకు కిరాణా దూరం

**ఇతర మొబైల్ పేమెంట్ యాప్స్‌కు మారిన 42 శాతం స్టోర్లు**

**రిజర్వ్ బ్యాంక్ ఆంక్షల ప్రభావం**

**కిరాణా క్లబ్ తాజా సర్వేలో వెల్లడి**

న్యూఢిల్లీ,

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గత వారం విధించిన ఆంక్షలు.. పేటీఎం మొబైల్ పేమెంట్ యాప్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో దేశంలోని కిరాణా స్టోర్లలో దాదాపు సగం పేటీఎంకు దూరమయ్యాయి. 42 శాతం కిరాణా వ్యాపారులు పేటీఎంకు బదులుగా ఇతర మొబైల్ పేమెంట్ యాప్స్‌ను వినియోగిస్తున్నట్టు కిరాణా క్లబ్ చేసిన ఓ తాజా సర్వేలో తేలింది. అంతేగాక 68 శాతం కిరాణా వ్యాపారుల్లో పేటీఎంపై నమ్మకం సన్నగిల్లినట్టు కూడా సదరు సర్వే చెప్పింది. 'ఆర్బీఐ ఆంక్షలు తమ లావాదేవీలను ఆటంకపర్చవచ్చని కిరాణా వ్యాపారులు భయపడుతున్నారు. అందుకే ముందు జాగ్రత్తగా ఇతర మొబైల్ పేమెంట్ యాప్స్‌ను వాడుతున్నారు' అని కిరాణా క్లబ్ వ్యవస్థాపక సీఈవో అన్షుల్ గుప్తా అన్నారు. పేటీఎంకు ప్రత్యామ్నాయ పేమెంట్ ఆప్షన్స్ కూడా బాగానే ప్రాచుర్యంలో ఉండటం.. కిరాణా స్టోర్లకు ఇప్పుడు దిగులు లేకుండా పోయిందని చెప్పారు. కాగా, తమ దుకాణాల్లోకి వచ్చే కస్టమర్లను పేటీఎం మినహా మరే ఇతర పేమెంట్ మొబైల్ యాప్‌నైనా వాడండి అంటూ కిరాణా వ్యాపారులు సలహా ఇస్తున్నట్టు కూడా ఇంకొందరు చెప్తుండటం గమనార్హం. ఈ సర్వేలో మొత్తం 5వేల మంది కిరాణా వ్యాపారుల అభిప్రాయాలను కిరాణా క్లబ్ తీసుకున్నది.

### ఫోన్‌పే టాప్

పేటీఎంకు బదులుగా చాలామంది ఫోన్‌పేను సూచిస్తున్నట్టు సర్వేలో స్పష్టమైంది. 50 శాతం రిటైలర్లు ఫోన్‌పే ద్వారా చెల్లింపులను చేయాలని తమ కస్టమర్లను కోరుతున్నారు. అలాగే 30 శాతం మంది వ్యాపారులు గూగుల్ పేను వినియోగిస్తుండగా, 10 శాతం మంది భారత్‌పేను వాడుతున్నారు. నిజానికి ఒకప్పుడు మొబైల్ పేమెంట్ యాప్స్‌లో పేటీఎం మాత్రమే టాప్‌లో ఉండేదన్న సంగతి విదితమే. ఆ తర్వాత ఫోన్‌పే, గూగుల్ పే నుంచి గట్టి పోటీ ఎదురైంది. ఈ క్రమంలో ఇప్పుడు ఆర్బీఐ ఆంక్షలు.. కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. ఈ నెల 29 తర్వాత పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లోని ఖాతాలు, ప్రీ-పెయిడ్ సాధనాలు, ఈ-వ్యాలెట్లలో కస్టమర్లు డిపాజిట్లను చేయరాదని, బ్యాంక్ కూడా వాటిని అంగీకరించరాదని జనవరి 31న ఆర్బీఐ ఆంక్షలు పెట్టిన విషయం తెలిసిందే. అయితే వ్యాలెట్లలో ఉన్న నగదును అయిపోయేదాకా వాడుకోవచ్చు. ఇక ఇప్పటికే కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపైనా బ్యాంక్‌పై ఆంక్షలుండగా, తాజా పరిమితులతో దాదాపుగా సంస్థ సేవలు నిలిచిపోయినట్టే అవుతున్నది. నిబంధనల అమలులో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్తున్నారు.

### ఇక పై ప్లాట్‌ఫామ్స్

తమ ఈ-కామర్స్ విభాగం పేరును పై ప్లాట్‌ఫామ్స్‌గా మార్చింది పేటీఎం. ఈ మేరకు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌వోసీ) వివరాల ప్రకారం తెలుస్తున్నది. కొద్ది నెలల క్రితమే ఈ పేరు మార్పు కోసం పేటీఎం విజ్ఞప్తి చేసినట్టు కూడా తెలుస్తున్నది.

బిట్సిలాను కొన్లేదు

ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) సెల్లర్.. ఇన్నోబిట్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బిట్సిలా)ను కొన్నారన్న వార్తలను పేటీఎం ఖండించింది. ఈ వార్తలు పూర్తిగా అసత్యమని, తప్పుదోవ పట్టించేవిగా శుక్రవారం ఓ ప్రకటనలో పేటీఎం అధికార ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

### ఈపీఎఫ్‌వో క్లెయిమ్‌లు..

ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన క్లెయిమ్‌లను ఈ నెల 23 నుంచి ఆపేస్తామని ఈపీఎఫ్‌వో ప్రకటించింది. దీనివల్ల సదరు ఖతాదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు. క్లెయిమ్‌లు ఆలస్యమవడం, ఖాతాల్లో జమవడం, విత్‌డ్రాయల్ సమస్యగా తయారవనున్నది మరి. గత ఏడాది ఎయిర్‌టెల్, పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతాల్లో ఈపీఎఫ్ పేమెంట్స్‌కు ఈపీఎఫ్‌వో అంగీకరించిన విషయం తెలిసిందే.

### డైరెక్టర్లు గుడ్‌బై

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ బోర్డుకు శింజిని కుమార్, మంజూ అగర్వాల్ గుడ్‌బై చెప్పారు. కుమార్ బ్యాంక్ ఆఫ్ అమెరికా, పీడబ్ల్యూసీ మాజీ ఉద్యోగి. ఇక అగర్వాల్ ఎస్బీఐ మాజీ ఎండీ. ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో వీరిరువురి రాజీనామా ప్రాధాన్యతను సంతరించుకోగా, ప్రస్తుత పరిణామాలన్నీ పేటీఎంను మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి.




## పీఎఫ్ వడ్డీరేటు ఈసారి 8 శాతమే!



న్యూఢిల్లీ,

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) కేంద్ర ట్రస్టీల బోర్డు (సీబీటీ) ఈ ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) సొమ్ముపై వడ్డీరేటును 8 శాతంగానే నిర్ణయించవచ్చన్న అంచనాలున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 8.15 శాతంగా ఉంటే, అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2021-22) 8.10 శాతంగానే ఉన్నది. అయితే ఈసారి ఇంకా తగ్గి 8 శాతానికే పరిమితం కావచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం.మరోవైపు ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలున్నందున వడ్డీరేటును యథాతథంగా ఉంచేందుకే కేంద్ర ప్రభుత్వం మొగ్గుచూపుతుందన్న అభిప్రాయాన్నీ ఓ ఈపీఎఫ్‌వో బోర్డు సభ్యుడు వెలిబుచ్చారు. దీంతో శనివారం జరిగే 235వ సీబీటీ సమావేశంలో ఏం నిర్ణయిస్తారన్నది ప్రాధాన్యతను సంతరించుకున్నది.ఇదిలావుంటే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులను పెంచేందుకు బోర్డు నుంచి ఈపీఎఫ్‌వో అనుమతుల్ని కోరే వీలు కూడా ఉన్నది. ప్రస్తుతం 10 శాతంగా ఉన్న పెట్టుబడుల పరిమితిని 15 శాతానికి పెంచాలన్నది ఈపీఎఫ్‌వో యోచన. దీనివల్ల పీఎఫ్ సొమ్ముపై మరింత రాబడులు అందుకోవచ్చంటున్నది. దీనిపై ట్రస్టీలు ఎలా స్పందిస్తారో చూడాల్సిందే. ఈపీఎఫ్‌వోలో 6 కోట్లకుపైగా సభ్యులున్నారు. సీబీటీ సిఫార్సు చేసిన వడ్డీరేటును కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదించి తుది ప్రకటనను విడుదల చేస్తుంది.

## 14న హైసియా సదస్సు

**ప్రారంభించనున్న మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,

హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్(హైసియా) ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జాతీయ సమ్మిట్ జరగబోతున్నది. ఈ నెల 14న హైటెక్స్ వేదికగా జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. 31వ సారి జరుగుతున్న ఈ సదస్సులో ఐటీ ప్రొడక్స్ ఎక్స్‌పో, వార్షిక ఇండస్ట్రీ అవార్డులు కూడా అందిస్తున్నట్లు హైసియా ప్రెసిడెంట్ మనీషా సాబూ తెలిపారు. అలాగే ఐటీ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టెక్ మహీంద్రా సీఈవో, ఎండీ సీపీ గుర్నానీ, టీసీఎస్ ప్రెసిడెంట్ వీ రాజన్నలు హాజరవుతున్నారు.

# మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాల నియామక పత్రాల అందజేత...



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావ్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా ఆధ్వర్యంలో డీసీసీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , చేతుల మీదుగా సోమవారం రోజు నర్మెట మండలం మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా దేవులపల్లి భాగ్యలక్ష్మి మరియు తరిగొప్పుల మండల మహిళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా చొక్కారపు రమలను నియమిస్తూ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని ప్రతి మండలంలో గ్రామ గ్రామాన మహిళా కాంగ్రెస్ కమిటీలు వేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు మహిళా కాంగ్రెస్ ద్వారా మహిళల అభివృద్ధికి పాటుపడాలని మహాలక్ష్మి గృహజ్యోతి పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేయాలని సూచించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

**ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి**



**అక్షిత న్యూస్ రాయపర్తి (తొర్రూర్)**

తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో నిన్న పెద్ద చెరువులో ఈతకు వెళ్లి గంధం యాకూబ్ కిన్నెర జంపన్న అనే ఇద్దరు విద్యార్థులు మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ చిన్నారుల మృతిదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. జరిగిన ఘటనపై ఆరతీసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని అన్నారు తల్లితండ్రులు పిల్లల కదలికలపై దృష్టి సారించాలని సూచించారు. ఝాన్సీ రెడ్డి వెంట నిరంజన్ రెడ్డి తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి అమ్మాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రామధాసు జయంతి వేడుకలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో ఉన్న భక్త రామధాసు విగ్రహం కు పాలాభిషేకం చేసి పూలమాలలు అలంకరించారు.అనంతరం భక్తులకు పులిహోర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ కార్యదర్శి యలమద్ది లెనిన్ కోశాధికారి తెల్లగొర్ల లింగస్వామి నెల్లూరు వీరబాబు ఎల్లంపల్లి శ్రీనివాసరావు నారాయణరావు వెంకటరమణ గుప్తా చిల్లంచర్ల భాస్కరరావు పచ్చ తిరుపతయ్య వేటుకూరి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# యోగ సూర్య నమస్కారాల పోటీల్లో రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన తండ్రి కూతుళ్ళు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని అలింపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంతపురి గణేష్ , ఆయన కూతురు హాసిని రథసప్తమి పురస్కరించుకుని వ్యాస మహర్షి యోగా సొసైటీ సిద్దిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారాల పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 400 మందికి పైగా పాల్గొనగా వారిలో మంతపురి గణేష్ అత్తుతమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు వారి కుమార్తె 5వ తరగతి చదువుతున్న మంతపురి హాసిని 661 సూర్య నమస్కారాలతో మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించి గోల్డ్ మెడల్ తో పాటు 5000 రూపాయలు నగదును అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే అద్భుత ప్రతిభ కనబరిచిన హసిని ని వారి తండ్రి గనేష్ ను ఆలింపూర్ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ , మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్లు , గ్రామస్థులు అభినందించారు.

# మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతి లక్ష్మికి వీడ్కోలు పలికిన సిబ్బంది





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయిన మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కార్యాలయ సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావుకు ఇంచార్జి బాధ్యతలు సోమవారం రాత్రి అప్పగించారు. అనంతరం ఎంపిడిఓ జ్యోతిలక్ష్మికి మండల పరిషత్ సిబ్బంది, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సెర్ప్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. మండలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనుల్లో సంపూర్ణ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జర్నలిస్టులు ఖాజాహామీదుద్దీన్, రంగా శ్రీనివాస్, ఎండి అస్లాం, పి. యాదగిరి, జివెంకన్న, జంగా లక్ష్మణ్ యాదవ్, ఎస్కె అయూబ్, ఖాజానాజీముద్దీన్, మంద సైదులు, కె. నాగాచారి, ఎ.రమేష్ రాంప్రసాద్, బొంగరాల మట్టయ్య, ఇంచార్జి ఎంపిడిఓ పి. కరుణాకర్ రావు, ఎంపీఓ టి. వీరారెడ్డి, ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, ఎపిఎం శేషయ్య, కృష్ణమూర్తి, ఆర్డబ్లుఎస్, పిఆర్ ఏఇఇలు మౌనిక, శారద, ఆదినారాయణ పాల్గొన్నారు.

# కేసిఆర్ సభను నిరసిస్తూ అడ్డుకుంటూ కాంగ్రెస్ మినీసభ..డిసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నీటిపారుదల ప్రాజెక్టులు, పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో అన్యాయం చేసిన మాజీ సిఎం కేసీఆర్ ఏ ముఖంతో ఈ నెల 13న నల్లగొండలో నిర్వహించే సభకు వస్తారని నల్లగొండ డిసిసి అధ్యక్షుడు కె. శంకర్ నాయక్ ప్రశ్నించారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నక్కలగండి, డిండి ఎత్తిపోతలు, ఎస్ఎల్బిసి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా తెలంగాణకు అన్యాయం చేసి, కృష్ణానదిపై ఉన్న 16ప్రాజెక్టులను కెఎంఆర్బికి అప్పగించారని ఆరోపించారు. కేసీఆర్ సభను అడ్డుకుంటూ నీరసనగా నల్లగొండలో కాంగ్రెస్ మినీ సభ నిర్వహిస్తామని ఆయన ఆయన తెలిపారు.బిఆర్ఎస్ రేపు నల్లగొండలో మాజీ సిఎం కేసీఆర్ సభను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని హెచ్చరించారు. బిఆర్ఎస్ అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా తొమ్మిది సంవత్సరాలు కాలం గడిపి ఈరోజు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కృష్ణా నది జలాలపై గత ప్రభుత్వ ఉన్నప్పుడే పక్క రాష్ట్రాన్ని కట్టబెట్టి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు హామీలు అమలు చేసి మరో రెండు హామీలకు క్యాబేజీ మిగతా రెండు గ్యారెంటీలు కూడా 100 రోజుల్లో పూర్తి చేస్తానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం పాటుపడుతుందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటుందని ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు బిఆర్ఎస్ అవలంబిస్తున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని ఇలాగే ప్రవర్తిస్తే బిఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో నిలదీస్తామన్నారు. సమావేశంలో పీసీసీ డెలిగేట్ చిరుమర్రి కృష్ణయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, పైడిమర్రి నరసింహరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు మాలికాంతరెడ్డి, మాడుగులపల్లి మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్రెడ్డి, మిర్యాలగూడ మండల అధ్యక్షులు బసవయ్య గౌడ్, తంగేళ్ల సత్తిరెడ్డి, పొలగాని వెంకటేష్ గౌడ్, బొంగర్ల వినోద్, కుక్కల సురేష పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

అక్షిత న్యూస్ రాయపర్తి (తొర్రురు) తొర్రూరు మండలంలోని కర్కాల గ్రామంలో దుర్గామాత విగ్రహప్రతిష్టపన కార్యక్రమంలో పలుకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు గ్రామంపై ఎల్లవేళలా ఉండాలని గ్రామ అభివృద్ధి కి అన్నివిధాలుగా సహకరిస్తానని గ్రామంలో అందరూ కలిసికట్టుగా పని చేసి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఎవరికి ఏ కష్టం వచ్చినా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి పెదగని సోమయ్య టౌన్ అధ్యక్షులు సోమా రాజశేఖర్ గ్రామ అధ్యక్షులు వెంకట్ రెడ్డి రవీందర్ రెడ్డి పార్టీ మండల గ్రామ ముఖ్యనాయకులు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



# కృష్ణా జలాల హక్కులపరిరక్షణ కాదు బిఆర్ఎస్ పరిరక్షణ కోసమే సభ

- కృష్ణా జలాలపై హక్కులను కాపాడడంలో నాడు విస్మరించి నేడు పరిరక్షణ అంటే ప్రజల నమ్మూతాం
- కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమల కుంభకోణం
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్



**నాంపల్లి, అక్షత న్యూస్:**

నల్లగొండలో కెసిఆర్ నిర్వహించే సభ కృష్ణా జలాల పరిరక్షణ కోసం కాదని తన పార్టీ బిఆర్ఎస్ పరిరక్షణ కోసమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ఎద్దేవా చేశారు మండల కేంద్రంలో సోమవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిత్కారనికి గురైన కెసిఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలు క్యాడరును కాపాడుకోవడం కోసమే కృష్ణా జలాల పేరుతో సభ నిర్వహిస్తున్నారని అన్నారు.అంతే కాకుండా మొన్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు ఒకరోజు ముందు నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఏపీ సీఎం జగన్ ఏపీ పోలీసుల చేత ఆక్రమించుకొని సెంటిమెంట్ ని రెచ్చగొట్టి బి ఆర్ఎస్ కు లబ్ధి చేయాలని జగన్ చూశారని.ఇప్పుడు ఏపీకి వెళ్లే కృష్ణా జలాల వివాదం పేరుతో ఏపీలో రాబోయే సాధారణ ఎన్నికల్లోవైసిపి జగన్ కు మేలు చేసేందుకు.కెసిఆర్ లబ్ది పొందేందుకు డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారుముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కృష్ణా జలాల పరిరక్షణను విస్మరించి. దక్షిణ తెలంగాణ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తానన్న కెసిఆర్ .నేడు కృష్ణ జలాల కోసం ఉద్యమం చేస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఐలయ్య యాదవ్ అన్నారు. పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో కాలేశ్వరం ప్రాజెక్ట్ . మిషన్ భగీరథ. విద్యుత్ శాఖ. ధరణిలో చేసిన అవినీతి అక్రమాల కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే అందుకే కొత్త నాటకం మొదలుపెట్టారని విమర్శించారు.కృష్ణ నది జలాల పై హక్కులను కాపాడడంలో విఫలమై విస్మరించిన కెసిఆర్.నేడు పరిరక్షణ ఉద్యమం అంటే పరిహాసం లా ఉందని ఎద్దేవా చేశారు. 10 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండి కృష్ణా జలాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనంపై పెదవి విప్పని కేసీఆర్ పదవి పోగానే పోరాటం అని ఆరాటం చేస్తే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. నాగార్జునసాగర్. శ్రీశైలం ప్రాజెక్టు . కృష్ణా ప్రాజెక్టులను కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ (కె ఆర్ ఎం బి ) కి టిఆర్ఎస్ ప్రభుత్వం అప్ప చెప్పడానికి నిధులు మంజూరు చేసి ఇప్పుడు తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. విభజన చట్టంలోనే కృష్ణా జలాల వాటాలు తేల్చేందుకు ప్రత్యేక కమిషన్లు వేసే నిబంధన ఉందన్నారు.గతంలోని సీఎం కేసీఆర్ కృష్ణా జలాల వాటాల విషయంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు పెట్టి తప్పు చేసి నేడు తప్పించుకోవడానికి నాటకం ఆడుతున్నారని అన్నారు.పదేళ్లలో కృష్ణ గోదావరి జలాల విషయంలో సమస్యలు వచ్చినా కెసిఆర్ స్పందించలేదని ఎన్నికలొచ్చినప్పుడే .రాజకీయ స్వార్థం కోసమే రాద్ధాంతం చేస్తారని చెప్పారు .ఉత్తర తెలంగాణలోని కాలేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లు ఖర్చుపెట్టి పూర్తిచేసిన కేసీఆర్. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం. ఎస్ ఎల్ బి సి.డిండి ఎత్తిపోతల పథకం లాంటి దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులకు పూర్తి చేయకుండా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కెసిఆర్ ఎన్ని కుయుక్తులు చేసినా పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల చేతుల్లో పరాభవం తప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణ ప్రాజెక్టులను కాపాడాలని వివక్షతకు గురి అయిన దిండిపోతుల పథకం. పాలమూరు రంగారెడ్డి ఎస్ ఎల్ బి సి లాంటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి పూర్తిచేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మోగుదాల పార్వతమ్మ. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య. మండల పార్టీ ఉపాధ్యక్షులు మేకల యాదయ్య.మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్. నాయకులు పుప్పాల యాదయ్య. దానబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో గంజాయి చాక్లెట్లు

**పోలీసులకు చిక్కిన గంజాయి ముఠా !**

**మాడ్గులపల్లి, అక్షిత ప్రతినిధి :**

గంజాయి చాక్లెట్లు పల్లెలకు పాకాయి. విద్యార్థులు, యువత గంజాయికి అలవాటు పడి జీవితాలు ఛిద్రం చేసుకుంటుండ్రు.గంజాయిని సిగరె ట్టు రూపంలో పొగను పీల్చి మత్తు కు అలవాటు పడిన యువత రూపం మార్చుకుని చాక్లెట్ రూపంలోకి మారి పోయింది. మత్తు సరదాగా అలవాటై ఆ తదువరి వ్యసనంగా మారుతుంది. అందమైన భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతుంది. నగరాలు... పట్నాలకు పరిమితమైన గంజాయి... పల్లెలకు తాకింది. గుట్టుచప్పుడుగా గుట్టుక్కున మింగేలా చాక్లెట్ల రూపంలో వల్లెల్లోనూ విక్రయాలు ఊపందుకున్నాయి. యువత, విద్యార్థు లను టార్గెట్ గా ఎంచుకుని గంజాయిని విక్రయించే ముఠాల స్థావరాలు పల్లెలకు విస్తరిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గంజాం యని అరికట్టేందుకు నడు%శీ%బిగించినప్పటికి విక్రయదారులు అంతే స్పీడ్...ప్రతిష్టాత్మకంగా విక్రయాలకు అదే జోరుతో ఊవ్విలూరుతుండ్రు. ఎంతవరకు వీలుచిక్కితే... అంత స్థాయిలో విక్రయించేందుకు ముఠాలు రంగంలోకి దిగాయి. పట్నాల నుంచి పల్లెలకు గంజాయిని సరఫరా చేస్తూ పాస్ట్ ఫుడ్ సెంటర్స్, పాన్ షాప్, కిరాణ దుకాణాల్లోనూ విక్రయిం చే పనిలో నిమగ్నమయ్యారు. తాజాగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ...సీఎంగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే గంజాయి సరఫరాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులకు అదేశాలు జారీచేశారు. అధికారులంతా గంజాయి విక్రయాలు, సరఫరా తదితర వాటిపై కొరడా ఝులిపిస్తున్నప్పటికి మారుమూల పల్లెల్లోనూ గంజాయి విక్రయాలు ఊపందుకుంటున్నాయి.

**గంజాయిని వివిధ రూపాల్లో సిద్దం చేసి విక్రయిస్తుండ్రు.**





విద్యార్థులు, యువతను టార్గెట్ గా ఎంచుకుని వారికి అనువైన స్థావరాలు, పాఠశాలలు, కళాశాలలకు అందుబాటులో విక్రయ కేంద్రాలు ఉండేలా అనువైన ప్రాంతాలనుఎన్నుకు ంటుండ్రు. మిర్యాలగూడ నియోజ కవర్గ పరిధిలోని వేములపల్లి, మాడ్గులపల్లి మండల కేంద్రాల్లోనూ గంజా యి జాడలు కనిపిస్తున్నాయి. మాడ్గులపల్లి మండలకేంద్ర లోని ఓ పాస్ట్ ఫుడ్ సెంటర్లో చాక్లెట్ల రూపంలో ఉన్న గంజాయిని విక్రయిస్తున్నారు. ఆనోట. ఈ నోట నుంచి పోలీసుల వరకు వెళ్లింది.సమాచారమందుకున్న మాడుగులపల్లి పోలీస్ లు పాస్ట్ ఫుడ్ సెంటర్ పై దాడులు జరిపి చాక్లెట్ల రూపంలో ఉన్న గంజాయి పొట్లాలు, ఐక్రయదారుడిని అదుపులోకి తీసుకు న్నారు. తీగలాగితే డొంక కదులుతుందన్న తరహాలో ఇంకనూ విచారణ సాగుతుంది. చాక్లెట్ల రూపంలో ఉన్న గంజాయి పొట్లాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి ? ఎంత కాలం నుంచి విక్రయిస్తున్నారు? సరఫరా చేసేదే వరు? తదితర వివరాలపై ఆరా తీస్తుండ్రు.

**పాస్ట్ ఫుడ్ సెంటర్ ఓ ఉద్యోగిది**

మాడుగులపల్లి మండలకేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ కేంద్రంలోని ఓ ఉద్యోగికి చెందిన పాస్ట్ ఫుడ్ సెంటర్ లో గంజాయి విక్రయాలు సాగుతున్నాయి. గత కొంత కాలం క్రితమే ఓ బినామీ పేరిట ముద్రలోను సదుపాయం కల్పించి పాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. నాటి నుంచి పాస్ట్ ఫుడ్ సెంటర్లో జోరుగా గంజాయి విక్రయాలు సాగిస్తున్న ట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. యువత భవిష్యత్ ను వరరిక్షిం చాల్సిన ఉద్యోగి యువత బతుకులను చిద్రం చేసే మత్తుకు బానిసలుగా చేసే పనికి ఒడిగట్టిండ్రు. పోలీస్ ల విచారణలో ఉన్న చాక్లెట్ గంజాయి ఎంత? ఎంత కాలంగా విక్ర యుస్తున్నారు? తదితర వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# మట్టి చేతుల మహానేత



విప్లవాత్మక భూ సంస్కరణలకు ఆద్యుడు.. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు చరణ్‌సింగ్. చిన్న, సన్నకారు రైతుల శ్రేయస్సు కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడాయన. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి రెండు సార్లు సీఎంగా, భారత ఐదో ప్రధానిగా సేవలందించిన చౌదరీ చరణ్‌సింగ్ రైతుల అభ్యుదయం కోసం నిరంతరం కృషి చేశారు. అందుకే ఆయన జయంతిని జాతీయ రైతు దినోత్సవంగా ఏటా మనం జరుపుకొంటున్నాం.ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్ జిల్లాలోని ఒక సాధారణ రైతు కుటుంబంలో 1902 డిసెంబర్ 23న జన్మించిన చరణ్‌సింగ్ దేశ ప్రధాని స్థాయికి ఎదిగారు. యూపీకి సీఎంగా సేవలందించిన ఏకైక జాట్ నేతగా రికార్డు సృష్టించారు. యూపీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లోని రైతు సంఘాలు ఇప్పటికీ చరణ్‌సింగ్ చూపిన బాటలోనే నడుస్తున్నాయంటేనే ఆయన ఎంతటి మహనీయుడో అర్థం చేసుకోవచ్చు.

మహాత్మాగాంధీ భావాలకు ప్రభావితమై, ఆయన సిద్ధాంతాలకు ఆకర్షితుడైన చరణ్‌సింగ్ స్వాతంత్ర్య సంగ్రామంలో చురుగ్గా పాల్గొన్నారు. రాజకీయాల్లో ఉంటేనే పేదలు, రైతులకు సేవ చేయగలనని భావించిన ఆయన చిన్న వయసులోనే రాజకీయ రంగప్రవేశం చేశారు. 1937లో స్వాతంత్ర్యానికి పూర్వమే శాసనసభ్యుడిగా ఎన్నికై రైతులకు అండగా నిలిచారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. రైతు కుటుంబంలో పుట్టి, మట్టి మనిషిగా పెరిగిన చరణ్‌సింగ్ అన్నదాతల కోసమే అహర్నిశలు శ్రమించారు. యూపీ మొదటి ముఖ్యమంత్రి గోవింద్ బల్లభ్ పంత్ క్యాబినెట్‌లో రెవెన్యూ మంత్రిగా సేవలందించి జమిందారీ వ్యవస్థ నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశారు. దున్నేవాడికే భూమి దక్కాలని చెప్పే చరణ్‌సింగ్.. రైతులకే భూ యాజమాన్య హక్కులు సిద్ధించేలా చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఉత్తర భారత్‌లో ప్రధాన రైతు సామాజిక వర్గాలైన జాట్, యాదవ్, గుజ్జర్, కుర్మి, ముస్లిం వర్గాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు.కాంగ్రెస్‌లోనే ఉంటూ దేశ తొలి ప్రధాని నెహ్రూ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, గ్రామీణ వ్యవస్థకు హాని కలిగించే ప్రభుత్వ వైఖరిపై గళమెత్తిన ధీశాలి చరణ్‌సింగ్. రామ్‌మనోహర్ లోహియా, రాజ్ నారాయణ్, నానాజీ దేశ్‌ముఖ్ తదితరుల మద్దతుతో 1967లో కాంగ్రెసేతర తొలి యూపీ సీఎంగా ఎన్నికయ్యారు. అతితక్కువ కాలమే సీఎంగా పనిచేసిన చరణ్‌సింగ్ భూసంస్కరణలను తీసుకొచ్చారు. 1977లో జనతా పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికై పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. అనతికాలంలోనే చరణ్‌సింగ్ అడుగులు ప్రధాని పీఠం దిశగా సాగాయి. జనతా పార్టీ (సెక్యులర్) చైర్మన్ రాజ్ నారాయణ్ మద్దతుతో 1979లో ప్రధాని పీఠాన్ని అధిరోహించారు. అయితే ఇందిరాగాంధీ మద్దతును ఉపసంహరించుకోవడంతో 23 రోజులకే చరణ్‌సింగ్ ప్రభుత్వం కూలిపోయింది.యూపీ, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్‌లలోని 160 అసెంబ్లీ సీట్లు, 40కి పైగా లోక్‌సభ స్థానాల్లో చరణ్‌సింగ్ సామాజికవర్గమైన జాట్ల ప్రభావం ఉంటుంది. ఎక్కువగా వ్యవసాయం చేస్తూ పొట్టపోసుకునే ఆ సామాజికవర్గానికి చరణ్‌సింగ్ ఆరాధ్య దైవం. రైతులకు ప్రాతినిధ్యం వహించిన ఆయనకు భారతరత్న వరించడం హర్షణీయం. అయితే రైతును రాజును చేయాలనే చరణ్‌సింగ్ ఆశయ సాధన దిశగా ప్రభుత్వాలు అడుగులు వేసినప్పుడే ఆయనకు అసలైన నివాళి అవుతుంది.

# ఆకలిపై పోరులో హరిత సేనాని

ఆకలిపై అలుపులేని పోరాటం సాగించిన వీరుడు.. హరిత విప్లవ పితామహుడిగా చరితార్థుడు.. సాగు బాగుకోసం ఆకుపచ్చని కలలు గన్న నిరంతర స్వాప్నికుడు.. ఎంఎస్ స్వామినాథన్.. సర్వోన్నత పౌరపురస్కారమైన భారతరత్నకు ఎంపిక కావడం ఆలస్యంగా జరిగిన న్యాయంగానే పరిగణించాలి. ఆహార స్వయం సమృద్ధికి బాటలు వేసిన అచ్చమైన అన్నదాతగా నిండైన, మెండైన జీవనయానం ముగించుకుని ఇటీవలే ఆయన దివంగతులయ్యారు. 1942 నాటి మాట. అటు గాంధీజీ తెల్లదొరలను 'క్విట్ ఇండియా' అన్నరోజులవి. రెండో ప్రపంచ యుద్ధం చండచండం, తీవ్రతీవ్రం అవుతున్నది. మరోవైపు వలసవాదం పుణ్యమా అని సమృద్ధ భారత్ ఆకలికేకలతో అలమటిస్తున్నది. 30 లక్షల మందిని బలిగొన్న డొక్కల కరువు పీడకలలో నుంచి మేలుకున్న సామాన్య మానవుడే స్వామినాథన్. కరువులను తరిమికొట్టిన హరిత సేనానిగా వినుతికెక్కాడు. బక్కజీవులకు పిడికెడు అన్నం పెట్టాలనే తపన అతడిని పొలంబాట పట్టించింది. తండ్రి కోరిక మేరకు తను డాక్టర్ కావాల్సి ఉండింది. రోగం నయం చేయడం కన్నా రోగానికి మూలమైన ఆకలిని అంతం చేయాలని ఆయన పంతం పూనారు. అన్నానికి మారుపేరుగా మారారు. దిగుబడులను పెంచే గుట్టు జన్యుశాస్త్రంలో ఉందని ఆ దిశగా అడుగులు వేశారు. కొత్త వంగడాలను సృష్టించి దేశానికి కడుపునిండా అన్నం దొరికే మార్గం చూపారు. పరిపాలన విధులు నిర్వహించే అధికారిగా ఉద్యోగ జీవితం ప్రారంభించినప్పటికీ అనతికాలంలోనే తనకు అత్యంత ప్రీతిపాత్రమైన వ్యవసాయ పరిశోధనలోకి అడుగుపెట్టారు. అమెరికా, యూరప్‌లో చేసిన పరిశోధనలకు సొంతగడ్డ మీద సానపెట్టారు. కటక్‌లోని వరి పరిశోధనా కేంద్రంలో ఆయన హరిత కృషి మొగ్గలు తొడిగింది. సారవంతమైన నేల, చక్కటి నీటి నిర్వహణకు మేలురకం విత్తనాలు తోడైతే దిగుబడి పెరుగుతుందని నిరూపించిన శాస్త్రవేత్త ఆయన. దక్షిణాది ప్రధాన ఆహారమైన వరిపంట తీరుతెన్నులను సమూలంగా మార్చివేశారు. ఆ తర్వాత ఉత్తరాది వారు ఎక్కువగా తినే గోధుమపై దృష్టి సారించారు. కరువు తీర్చారు.

1947లో భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యం అయితే సాధించింది కానీ, ఆకలి నుంచి విముక్తం కాలేదు. వలస పాలనలో వ్యవసాయం అడుగంటింది. ప్రజలకు సరిపడా ఆహారాన్ని దేశం అందించలేకపోతున్నది. ఈ సుడిగుండం నుంచి బయటపడాలని భారత్ చూస్తున్నది. సాగును ఆధునీకరించే వనరులు మనదేశంలో అప్పటికీ అరకొరగానే ఉన్నాయి. అమెరికా వంటి దేశాల నుంచి ధాన్యం ఓడల కోసం ఎదురుచూసే దీన, పరాధీన పరిస్థితి. అలాంటి నేపథ్యంలో దేశంలో హరిత విప్లవానికి నారు పోశారు స్వామినాథన్. 1947లో 60 లక్షల టన్నులున్న గోధుమ దిగుబడి ఇరవై ఏండ్లలో మూడింతలైంది. ఇది హరిత విప్లవం తొలి విజయాల్లో ఒకటి. నోబెల్ బహుమతి గ్రహీత, అమెరికా వ్యవసాయ శాస్త్రవేత్త నార్మన్ బోర్లాగ్‌తో కలిసి స్వామినాథన్ చేసిన పరిశోధనలు భారతదేశ వ్యవసాయరంగ అభివృద్ధికి అండగా నిలిచాయి. ఇక్కడి నేల పరిస్థితులకు అనుగుణమైన 'గెయిన్స్' వంటి మేలురకం గోధుమ పొట్టి వంగడం తయారు చేయగలిగారు. ఇలాంటి సృజనాత్మకమైన పరిశోధనలే స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహునిగా నిలబెట్టాయి.హరిత విప్లవానికి సారథ్యం వహించిన స్వామినాథన్ ఆ విప్లవ దుష్ఫలితాల గురించి కూడా ఆనాడే హెచ్చరించారు. పంటలే కాదు, ఆ పంటలను పండించే రైతుల బాగోగుల గురించి కూడా ఆయన లోతుగా ఆలోచించేవారు. కనీస మద్దతు ధరకు సర్కారు అండగా నిలవాలని గట్టిగా వాదించినవారిలో ఆయన కూడా ఉండడం విశేషం. సగటు ఉత్పాదక వ్యయానికి 50 శాతం అధికంగా చేర్చి మద్దతు ధర నిర్ణయించాలన్న ఆయన సూచన సర్వజనామోదం పొందింది.సాగు బాగు కోసం నిరంతరం తపించిన స్వామినాథన్‌కు తెలంగాణతోనూ సన్నిహిత అనుబంధం ఉంది. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ వ్యవసాయ రంగంలో సాధించిన అద్వితీయ విజయాలను ఆయన మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. 2014లో ముఖ్యమంత్రిగా కేసీఆర్ పగ్గాలు చేపట్టిన తర్వాత స్వామినాథన్ తెలంగాణకు వచ్చారు. వ్యవసాయ రంగం అభివృద్ధిపై పలు సలహాలు, సూచనలు చేశారు. స్వామినాథన్ చూపిన బాటలో తెలంగాణ పయనిస్తుందని సీఎం కేసీఆర్ ప్రకటించారు. తదనంతర కాలంలో వ్యవసాయ రంగంలో తెలంగాణ సాధించిన అద్భుత విజయాలపై స్వామినాథన్ ఆసక్తి చూపేవారు.వ్యవసాయ శాస్త్రవేత్తగా అద్వితీయమైన సేవలందించిన స్వామినాథన్‌ను జాతీయ, అంతర్జాతీయ పదవులు, అవార్డులు లెక్కకు మించి వరించాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలికి, తర్వాత అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. 1987లో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆహార బహుమతి మొట్టమొదటి గ్రహీత ఆయనే. అంతర్జాతీయంగా రామన్ మెగసెసె అవార్డు, ఐన్‌స్టీన్ సైన్స్ అవార్డు లభించాయి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు అందుకున్నారు. ఇప్పుడు భారతరత్న ఆయనను వరించి తనను తాను గౌరవించుకుంది.

# నిరంతర సంస్కరణశీలి.. పీవీ

**2020, జూన్ 28వ తేదీన పీవీ శతజయంతి ఉత్సవాలను ప్రారంభించిన సందర్భంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో ఉన్న 'జ్ఞానభూమి'లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రసంగ సారాంశం.పీవీ నరసింహారావు గురించి ఇదీ, అదీ అని చెప్పడానికి సాహసం కావాలి. ఆయన ఏది కాదో చెప్పలేని పరిస్థితి, పీవీ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే 380 డిగ్రీల పర్సనాలిటీ ఆయనది. ఆయన అంత అద్భుతమైన వ్యక్తి, అంతే అద్భుతమైన వ్యక్తిత్వం ఆయన సొంతం. ఆయన వ్యక్తిత్వ పటిమ.. ఆయనకు ఆయనే సృష్టించుకున్న గరిమ. ఆయన గురించి వర్ణించడానికి మాటలు చాలవు. అతనొక గొప్ప సంస్కరణశీలి%ా% నిరంతర సంస్కరణశీలి. ఒక నాయకుడిగా సంస్కరణలు చేయడానికి కూడా ధైర్యం ఉండాలి. వాటివల్ల వచ్చే విమర్శలను తట్టుకోగలిగే ధైర్యం ఉండాలి. సంస్కరణలకు నిలువెత్తు రూపం పీవీ. పీవీ ఏ రంగంలో, ఏ స్థానంలో ఉన్నా అక్కడ సంస్కరణలు తేవడమే ఆయన పని. అందుకే సంస్కరణశీలి అనే మాటకు పీవీ సరైన వ్యక్తి.**

రాష్ట్రంలో పీవీ విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు సర్వేల్‌లో రెసిడెన్షియల్ స్కూల్‌ను స్థాపించి గురుకుల విద్యకు ఆయన నాంది పలికారు. మన డీజీపీ మహేందర్‌రెడ్డి సహా అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్, దౌత్యవేత్తలు.. ఇలా ఎంతోమంది రత్నాలను సర్వేల్ స్కూల్ తయారు చేసింది. పీవీకి ఆ తర్వాత కేంద్రంలో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా అవకాశం వచ్చింది. అప్పటి వరకు ఆ శాఖ పేరు విద్యా శాఖగా ఉండేది. ఈ పేరు సరైంది కాదని చెప్పి, ఆ శాఖ పేరును హెచ్ఆర్డీ మంత్రిత్వ శాఖగా ఆయన మార్పించారు. ఆ తర్వాత



హెచ్ఆర్డీ మంత్రిగా దేశవ్యాప్తంగా నవోదయ పాఠశాలలకు శ్రీకారం చుట్టారు. ఓ సందర్భంలో పీవీకి జైళ్ల శాఖ అప్పగించారు. అక్కడ కూడా సంస్కరణలు చేపట్టి ఓపెన్ జైల్ అనే కాన్సెప్ట్ తీసుకొచ్చారు. ఆయన వ్యక్తిత్వ పటిమ అలాంటిది. ఆయన తీసుకొచ్చిన గురుకుల విద్య.. నేడు విద్యావ్యవస్థకే తలమానికంగా ఉంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం కూడా పీవీ ఆశయం కోసమే కొత్తగా 900 గురుకులాలను ఏర్పాటు చేసింది. ఆయన ఆశయం కోసం తీసుకొచ్చిన గురుకులాల్లో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి. బోర్డు పరీక్షల్లో 99.9 శాతం, కొన్నిచోట్ల 100 శాతం ఫలితాలు వస్తున్నాయి. ఇది పీవీ చూపించిన బాట.పీవీ నరసింహారావు ఇంగ్లిషులో కొత్త సామెతను తీసుకొచ్చారు. తూర్పు దిక్కున ఉన్నటువంటి దేశాలను పట్టించుకోని ప్రపంచానికి 'లుక్ టు ఈస్ట్' అని పిలుపునిచ్చారు. ఎంతసేపు మీరే కాదు.. ఈస్ట్‌లో కూడా గొప్పగొప్ప సంస్కరణలు జరుగుతున్నాయి. మాకు చరిత్ర ఉన్నది. సంస్కృతి ఉన్నది. గొప్ప వైవిధ్యం ఉన్నదని చెప్పారు. పాశ్చాత్య ప్రపంచమంతా ఈస్ట్ వైపు చూసేలా చేసిన వ్యక్తి పీవీ, ఇది ఇంకొకరికైతే సాధ్యమయ్యేది కాదు. ఆ విధంగా చెప్పడానికి భయపడేవారు. కానీ, పీవీ తాను నమ్మిన వాదానికి కట్టుబడి ఉండేవారు. దానికి అనుగుణంగానే చెప్పవలసిన దాన్ని ఎలాంటి తడబాటు లేకుండా స్పష్టంగా చెప్పేవారు. ఇదే ఆయన్ను ప్రత్యేకంగా తీర్చిదిద్దింది.ఎక్కడ అవకాశం వస్తే అక్కడ సంస్కరణలు చేసే పీవీ, ఏపీ ముఖ్యమంత్రిగా అవకాశం రావడంతో భూ సంస్కరణలు చేశారు. ఈ సంస్కరణలు ఆయనతోనే, ఆయన కుటుంబంతోనే ప్రారంభించారు. అప్పటికే ఆయన స్వయంగా పెద్ద భూస్వామి. 1200 ఎకరాల ఆసామి. భూసంస్కరణల్లో భాగంగా ఆయనకు, ఆయన కుటుంబానికి అర్హత ఉన్నంతవరకు 100 నుంచి 200 ఎకరాల భూమి ఉంచుకొని, మిగిలిన భూమిని నికార్సుగా ప్రభుత్వానికి అప్పగించినటువంటి మహోన్నత వ్యక్తి. ఇది మామూలు విషయం కాదు. అదే ఈ రోజుల్లో అయితే మాయా మశ్చీంద్ర చేసి, ఏదో చేసి ఓ పదెకరాలు ఇచ్చి తప్పించుకుంటరు. కానీ, పీవీ అలా కాదు. అందుకే 'పీవీ మన తెలంగాణ ఠీవీ' అని అంటున్న. తన ఆస్తిని ప్రభుత్వం ద్వారా ప్రజలకు అప్పగించడమే నిజమైన సంస్కరణశీలి లక్షణం. అది పీవీగారిలో పుష్కలంగా ఉన్నది. ఆయన ఆచరించి చూపారు. జాగీర్దారు, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను ఆయన స్వయంగా చూశారు. దానినుంచి ఎంతో నేర్చుకున్నారు. దీని ఫలితమే ఆయన చేపట్టిన భూసంస్కరణలు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. దీనికి ఆద్యులు.. కారణభూతులు పీవీనే అని చెప్పకతప్పదు. పీవీ చెప్పడమే కాదు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ఎన్ని విమర్శలు వచ్చినా తన లక్ష్యం చేరేవరకు పటిష్టంగా అమలుపరిచారు. ఇదీ మన చరిత్ర, మన సొంత చరిత్ర, మన వంగర చరిత్ర, మన తెలంగాణ చరిత్ర.పీవీ ప్రధాని అయ్యేనాటికీ దేశ గమ్యం అంధకారమై ఉన్నది. మన బంగారాన్ని ఇతర దేశాల బ్యాంకుల్లో పెట్టి పరువు నిలబెట్టుకుంటున్న సందర్భం అది. అలాంటి క్లిష్ట సమయంలో పీవీ ప్రధానమంత్రి పదవి చేపట్టారు. ఆయనేమీ ముఠాలు కట్టి, ఇంకోటి చేసి ప్రధాని పదవి సాధించుకోలేదు. ఆయనకు వరించి వచ్చిన అవకాశం అది. దాన్ని కూడా ఆయన ఎంత గొప్పగా చేశారో మనకు తెలుసు. అప్పటివరకు రాజకీయాల్లో లేనటువంటి ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను ఆర్థికమంత్రిని చేసి, ఆయన ద్వారా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. మనం ఇప్పుడు అందరం అనుభవిస్తున్నటువంటి ఆర్థిక స్వేచ్ఛ, పొందినటువంటి ఆర్థిక పరిణతికి ప్రధాన కారణభూతుడు పీవీ నరసింహారావు. భారతదేశం ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కి ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదిగిందంటే అది ఆయన చలవే. పబ్లిక్ సెక్టార్ల మీద పోటీతత్వం పెరిగిందంటే, ప్రైవేట్ రంగం ప్రభుత్వరంగంతో, ప్రభుత్వరంగం ప్రైవేట్ రంగంతో పోటీపడే ఆర్థిక సృజన జరిగిందంటే దానికి ఆద్యుడు పీవీనే.ప్రపంచం మారుతూ ఉంటుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితి భవిష్యత్తులో ఉండదు. కాబట్టి సంస్కరణలు నిరంతరం జరగాల్సిన ప్రక్రియ. ఈ భూమ్మీద మనుషులు జీవించి ఉన్నంతకాలం సంస్కరణలు జరుగుతూ ఉండాల్సిందే. పరిస్థితులను బట్టి ఎప్పుడు, ఏది అవసరమో దాన్ని స్వీకరించాలి. అది అభ్యుదయవాదుల ఆలోచనా సరళి. పీవీ గొప్ప అభ్యుదయవాది కాబట్టే నిరంతర సంస్కరణశీలిగా ఉన్నారు. ఆ కాలానికి, ఆ పరిస్థితికి ఏ సంస్కరణ అవసరమో అర్థం చేసుకొని, చదివి ఇతరులకు నేర్పి.. అందరినీ ఒప్పించి సంస్కరణలను అమలు చేసిన గొప్ప వీరుడు. పీవీ ఎవరికీ భయపడకుండా తనకు అర్థమైతే.. తనకు పూర్తిగా నమ్మకం కలిగితే ఆ సంస్కరణను అమలు చేస్తారు. అలా ఆయన నాడు చేసిన సంస్కరణలే నేడు ఫలితాలిస్తున్నాయి.తన గ్రామం నుంచి రాష్ట్రం, దేశం.. మొత్తం ప్రపంచానికే విజ్ఞానాన్ని అందించిన మహోన్నత వ్యక్తి పీవీ. అలాంటి గొప్ప వ్యక్తికి లభించాల్సినంత గౌరవం లభించలేదు. ఇందుకు అనేక కారణాలు న్నాయి. ఇది సందర్భం కాదు కాబట్టి రాజకీయాల్లోకి పోదల్చుకోలేదు. ఆయనకు చేయాల్సిన వారు చేయకపోవడం వల్ల మనం మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున మన బిడ్డ పీవీ పేరు ప్రఖ్యాతులను ప్రపంచవ్యాప్తం చేస్తున్నాం.పీవీ ఒక గొప్ప వ్యక్తిత్వ నిర్మాణానికి ప్రతీక. ఆయనకు కుల బలం లేదు. గొప్పగా ధన బలం లేదు. మరి ముఖ్యమంత్రి ఎట్లయ్యారు? కేంద్ర మంత్రి ఎట్లయ్యారు? ప్రధానమంత్రి ఎట్లయ్యారు? ఆయన ముఠాలు గట్టే వ్యక్తి అసలే కాదు. ఆయన జీవితంలో, రాజకీయ ప్రస్థానంలో ఎక్కడ కూడా అలాంటి పార్శ్వమే కనిపించదు. తనపై తనకుండే ఆత్మవిశ్వాసం, తాను సముపార్జించుకున్న విజ్ఞానం, అనుభవమే ఆయన్ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసింది. అన్నింటినీ మించి ఇందిరాగాంధీ వంటి నాయకురాలు క్లిష్ట సమయంలో పిలిచి మాట్లాడే స్థాయికి ఎదగడంతో పాటు ఆమె అంతరంగికుల్లో ఒకరిగా ఎదిగే స్థాయి ఆయనకు వచ్చిందంటే ఆయనకు గల వాక్శుద్ధి. చిత్తశుద్ధే అందుకు కారణం.పీవీ అంతర్ముఖుడిగా ఉంటారు. కానీ, ఆయన అంతర్ముఖుడు కాదు. అలా అయితే 17 భాషలు ఎలా నేర్చుకుంటారు? ఆయన ఎక్కువగా మాట్లాడరు.. అంతేకానీ ఆయన మాట్లాడితే మాత్రం సరస్వతీదేవి నాట్యం చేసినట్టే ఉంటుంది. ఓయూలో వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారని నాటి నిజాం ఉస్మానియా నుంచి పీవీని బహిష్కరించారు. తన రాజ్యంలో ఎక్కడా సీటు ఇవ్వొద్దని ఆదేశించారు. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో పొరుగు రాష్ట్రం మహారాష్ట్రకు పోయి యూనివర్సిటీలో సీటు సంపాదించుకొని చదువుకున్నారు. చదువుకోవడమే కాదు, గొప్పగా మరాఠీ భాష కూడా నేర్చుకున్నారు. మరాఠీ నవలలను తర్జుమా చేసేంత, అనర్గళంగా ప్రసంగించే శక్తి సంపాదించారు.పీవీ ఓ గొప్ప విద్యార్థి. ఆయనకు వయస్సుతో నిమిత్తం లేదు. ఆయనకు ఎలాంటి హద్దుల్లేవు. ఆయన అనుకున్నారంటే నేర్చుకోవాల్సిందే. అలా కాకపోతే 17 భాషలు ఎలా వస్తాయి? ఒక భాష నేర్చుకోవడానికి మనకు తలపానం తోకకు వస్తది. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో పీవీతో మాట్లాడుతూ%ా% 'రాబోయేదంతా కంప్యూటర్ యుగమండి.. కచ్చితంగా గ్లోబ్‌ను కంప్యూటరే డామినేట్ చేస్తది. కానీ ఈ ముసలివాళ్లతోనే చిక్కొచ్చి పడింది. వీళ్లు మార్పును స్వాగతించరు. మారరు' అని అన్నరు. దీంతో పీవీకి కోపం వచ్చి వెంటనే ఆయన కూతురు వాణికి ఫోన్ చేసి నీ కంప్యూటర్ పట్టుకొని సాయంత్రం విమానానికి రమ్మన్నారట. ఆ విధంగా వేగంగా కంప్యూటర్ నేర్చుకొని జీవితం చివరి దశ వరకు కంప్యూటర్ మీదనే పనిచేశారు. ఆయనకు అంతపట్టు ఉండేది. సామాజిక దృక్పథాన్ని అలవరుచుకున్న వ్యక్తి. అందుకే ఆయన్ను 360 డిగ్రీల పర్సనాలిటీ వ్యక్తి అని అన్నాను.పీవీలో రసజ్ఞత కూడా ఉంది. సాహిత్యం చదువుకున్నా ఆయన గొప్పలు చెప్పుకోలేదు. ఆయన చాలా అద్భుతమైన కవి, రచయిత, సాహిత్య పిపాసి. విశ్వనాథ సత్యనారాయణ రాసినటువంటి 'వేయిపడగలు' చాలా గొప్ప నవల. చాలామంది పీవీ గారు దీన్ని హిందీలోకి అనువాదం చేశారని చెప్తారు. కానీ ఆయన అనువాదం చేయలేదు. అనుసృజన చేశారు. ఎవరో విశ్వనాథ సత్యనారాయణను అడిగారట%ా% 'పీవీ మీ నవలను హిందీలోకి అనువాదం చేశారు కదా మీకు ఎలా అనిపించింది' అని, అప్పుడు విశ్వనాథ సత్యనారాయణ చెప్తూ 'అసలు పీవీ హిందీలో రాస్తేనే నేను తెలుగులోకి అనువాదం చేసినట్టు అనిపించింది' అన్నారట. రసజ్ఞత ఉంది కాబట్టే వేయిపడగలు నవలను చదివి, తాను పొందిన రసప్రాప్తిని మొత్తం దేశానికి తెలియజేయాలనే తపనతో దాన్ని హిందీలోకి అనువదించారు.పీవీకి చదువుతో పాటు సంస్కారం, సంస్కృతి ఉన్నాయి. చదువుతో పాటు ఉండాల్సిన రసజ్ఞత, సంస్కారం, సంస్కృతి అన్నీ కూడా గొప్పగా ఉన్నటువంటి మూర్తిమత్వం పీవీ సొంతం. భాస్కర శతకంలోని ఓ పద్యం ఇందుకు ఉదాహరణ. చదువది యెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చ రెచ్చటన్ బదనుగ మంచికూర నలపాకము చేసిన నైన నందు నింపొదవెడునుప్పులేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!మంథని శాసనసభ్యునిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టిన పీవీ నరసింహారావు.. శాసనసభ్యునిగా, మంత్రిగా, కేంద్రమంత్రిగా, సీఎంగా, ఏఐసీసీ అధ్యక్షుడిగా, దేశ ప్రధానమంత్రిగా, నిరంతర సంస్కరణశీలిగా అంచెలంచెలుగా ఎదిగినా.. తన సాహిత్య పిపాసను మాత్రం వదులుకోలేదు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత సాహిత్యానికి సమయం కేటాయించడం కష్టమవుతుంది. కుటుంబానికి సమయం దొరకదు. ప్రజాజీవితంలో ఉన్నప్పటికీ ఆయన ఎప్పుడు కూడా చదువరి లక్షణాలను వదులుకోలేదు. ఓ సాయుధపోరాట యోధుడిని 'గొల్ల రామవ్వ' ఏ విధంగా కాపాడిందో అద్భుతంగా చెప్పారు.ఏ పోరాటమైనా నాయకత్వం ఆంధ్రులది.. చచ్చేటోళ్లు మనోళ్లు ,, గొప్ప పని చేసినోళ్లు మనోళ్లే. అన్నిరకాల తెలంగాణ ప్రభలు, ప్రతిభలు మసకబారినై. అవన్నీ కూడా బయటకు తీయాలె. తెలంగాణ భవిష్యత్ తరాలకు ఆ చరిత్ర అందించాలి. పీవీ మహోజ్వలమైన చరిత్ర కలిగిన ధీశాలి. ఆసక్తి గల వారు పీవీ మీద 360 డిగ్రీస్ పర్సనాలిటీ పేరుతో పుస్తకమే రాయవచ్చు. అంతపెద్ద జీవితం అతనిది. ఆచరణ ఉంది, వ్యక్తిత్వం ఉంది. అంచెలంచెలుగా ఎదిగిన తీరు మన కళ్లముందు ఉంది. ఒక వ్యక్తి తన వ్యక్తిత్వ పటిమను పెంపొందించుకునేందుకు పీవీ చరిత్ర ఆదర్శంగా నిలుస్తది. ఒక గైడ్‌లా నిలుస్తది. ఎలాంటి అండదండ లేకున్నా%ా% తన జ్ఞానం మీద, విజ్ఞత మీద, వ్యక్తిత్వ పటిమ మీద ఇన్ని పదవులు అలంకరించిన వ్యక్తి ఒక పీవీ మాత్రమే. ఆయనకు నేపథ్యం లేదు తనకు తాను వ్యక్తిత్వాన్ని, వ్యక్తిత్వ పటిమను పెంపొందించుకుంటూ ఏ స్థాయిలో అయినా సరే ముందుకుపోయి చరిత్రలో అధ్యాయనాన్ని సృష్టించగల వ్యక్తి ఆయన.మొట్టమొదటి కంట్రీ ప్లానింగ్ మొదలుపెట్టిన వ్యక్తి నెహ్రూ అయితే, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ. తన వినూత్న ఆర్థిక సంస్కరణలతో గ్లోబల్ ఇండియాను ఆవిష్కరించిన వ్యక్తి పీవీ. నెహ్రూకు సమాంతరంగా ఉన్నటువంటి వ్యక్తి పీవీ. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఇష్టం లేనివారికి ఇష్టం లేకపోవచ్చు, అది వేరే విషయం.33 జిల్లాల్లో హోర్డింగ్స్ పెట్టాలని చెప్పిన. పీవీకి సంబంధించిన కరీంనగర్, వరంగల్, వంగరలో కూడా ఉత్సవాలు జరుగుతున్నాయి. గల్లీలో మీటింగ్ పెట్టుకొని చెప్పే వ్యక్తి కాదు పీవీ. తెలంగాణ బిడ్డలు దేశమంతా గర్జించాలి. ఇతర రాష్ట్రాల్లోనూ కలకత్తా, ముంబయి, ఢిల్లీలో కూడా 'సన్ ఆఫ్ ది సాయిల్ ఆఫ్ ఇండియా' అని హోర్డింగ్ పెట్టారు. బహుముఖ వ్యక్తిత్వం, ధీశాలి, ప్రజ్ఞా దురంధరుడు, భాషా కోవిదుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సంస్కరణశీలి. ఆయనలోని అన్ని కోణాలు వెలుగులోకి రావాలి. ఇందుకు కేశవరావు సరైన వ్యక్తిగా భావించి ఈ బాధ్యతలను ఆయనకే అప్పగించినం. పీవీకి, కేకేకు మధ్య మంచి సంబంధాలున్నాయి. ఈ ఉత్సవాల నిర్వహణకు రూ.10 కోట్లు విడుదల చేశాం. ఈ సంవత్సరం మొత్తం పీవీ శతజయంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం.పీవీని 'అర్ఫన్ మౌలా' అని పాకిస్థాన్‌కు చెందినవారే అన్నారు. విదేశాంగమంత్రిగా ఉన్నప్పుడు పీవీ పాకిస్థాన్‌ను సందర్శించారు. అక్కడి అధికారి 'మా తాజ్ మహల్‌ను తీసుకున్నారు. అందుకు పరిహారం ఇవ్వాలి' అని అడిగారట. వెంటనే పీవీ తడుముకోకుండా మీరు మా తక్షశిల, హరప్పా మొహెంజోదారో తీసుకున్నారు కదా, దానికి ఏం ఇచ్చారని ప్రశ్నించారు. దీంతో వాళ్లు మళ్లీ తాజ్ మహల్ గురించి మాట్లాడలేదట.పీవీ రచనలు చాలా ఉన్నాయి. అముద్రితంగా ఉన్నటువంటి రచనలను తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ముద్రిస్తాం. అన్ని యూనివర్సిటీలకు ఈ రచనలను పంపిస్తాం. పీవీ వ్యక్తిత్వ పటిమ గురించి అద్భుతమైన స్థాయిలో మూడు నాలుగు ఎడిషన్స్ తీసుకురావాలని కేకేను కోరుతున్నా.. వాటిని అద్భుతంగా రాయాలి. వాటిని ఇండియాలో ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలకు, అన్ని భాషల్లో పంపిస్తాం. యూనివర్సిటీ, కాలేజీ లైబ్రరీల్లో ఉండదగిన పుస్తకాలుగా ఉండాలి. 'హౌ టు బిల్డ్ ఏ స్ట్రాంగ్ ఇండివిజువాలిటీ' అనేదానికి పీవీ ఓ ప్రతీక. కాబట్టి ఈ పుస్తకాలు ఉండాలి. విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో పీవీ శతజయంతి ఉత్సవాలు చేయడం అవసరమా? వీటికి ఇంత ప్రాధాన్యం అవసరమా? అనే సందేహాలు వచ్చాయి. కానీ, ఉత్సవాలు నిర్వహించడం తప్పకుండా అవసరమే. నిన్నటి గతమే నేటి చరిత్ర అవుతుంది. ఒక గొప్ప తెలంగాణ బిడ్డ.. ప్రపంచానికే సేవ చేసిన వ్యక్తిని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉన్నది. గుర్తుచేసుకోవడమే కాదు, ఆయన గురించి ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. అందుకే ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నాం.పీవీ మన జాతి బిడ్డ. తెలంగాణ బిడ్డ కాబట్టి ఆయన గురించి ప్రపంచానికి వందకు వంద శాతం ఢంకా బజాయించి చెప్పాలి. రాష్ట్రస్థాయిలో, అంతర్రాష్ట్ర స్థాయిలో, జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పీవీ ఉత్సవాలు జరగాలి. పీవీ శతజయంతి ఉత్సవాలు జ్ఞానభూమిలో మాత్రమే జరగడం లేదు. 51 దేశాల్లో జరుగుతున్నాయి. ఇందుకు నేను గర్వపడుతున్నా. ఈ బాధ్యతలను మున్సిపల్ శాఖ మంత్రి రామారావు తీసుకొని చక్కగా నిర్వహిస్తున్నారు.పీవీ తాను చేసిన ప్రతి పనిలో జీవించేవారు. మంత్రిగా ఉంటే అందులో జీవించేవారు. ముఖ్యమంత్రి ప్రజల కోసమేనని నిరూపించారు. అందరికీ అభివృద్ధి ఫలాలు అందాలని కృషిచేశారు. అందరికీ అధికారం దక్కాలనేవారు. పీవీ కాలంలోనే బీసీలకు రాజకీయ ప్రోత్సాహం దక్కిందనడం ఎవరూ కాదనలేని నిజం. అందరూ బాగుండాలని కోరుకోవడమే కాదు, ఆచరించి చూపిన వ్యక్తి పీవీ. ఆశ్రయం లేని వాళ్లకు ఆశ్రయం కల్పించి.. వారిని తీర్చిదిద్ది ఉన్నతమైన పదవులిచ్చి ఆదరించిన గొప్ప వ్యక్తి మన పీవీ.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## నటించేందుకు సిద్ధంగా ఉన్నా..

మయోసైటిస్‌తో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయిన తర్వాత యాక్టింగ్ నుంచి కొంతకాలం విరామం తీసుకుంటున్నట్లు సమంత ప్రకటించిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఆమె తిరిగి నటించేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఓ వీడియోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది సమంత. ఇందులోనే తన ఆరోగ్య పరిస్థితిని కూడా వెల్లడించింది. త్వరలో మళ్లీ నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. యాక్షన్ థ్రిల్లర్ 'సిటాడెల్' తర్వాత సమంత ఒక్క సినిమాకు కూడా సైన్ చేయలేదు. యూఎస్‌లో మయోసైటిస్ వ్యాధికి చికిత్స తీసుకుంటూ ఇన్‌స్టా స్టోరీలతో టైంపాస్ చేసింది. ఆమె 'సిటాడెల్' అనే వెబ్ సిరీస్‌లో నటించిన విషయం తెలిసిందే. దీంట్లో వరుణ్ ధావన్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంది సమంత. విదేశీచిత్రం 'చెన్నై స్టోరీస్' కూడా ఆమె సంతకం చేసింది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## దిగజారుతున్న బంధాల కథ

తోబుట్టువుల పాత్ర అనగానే బాలీవుడ్‌లో చాలా మందికి గుర్తుకువచ్చేది అపర్‌శక్తి ఖురానానే. ఆయనతో కలిసి వాణి కపూర్ నటించనున్న సినిమా త్వరలో పట్టాలెక్కనుంది. నిక్కీ విక్కీ భగ్నాని ఫిలిమ్స్ పతాకంపై తెరకెక్కనుందీ చిత్రం. పరేష్ రావల్ ఈ చిత్రంలో ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. నవజ్యోత్ గులాటి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను నిక్కీ భగ్నానీ, విక్కీ భగ్నానీ నిర్మించనున్నారు. ఆధునిక కాలంలో బంధాలు బంధుత్వాల నేపథ్యంలో ఈ సినిమా రూపొందుతున్నది. మనుషుల మధ్య సంబంధాలు అంతకంతకూ దిగజారిపోతున్న తీరును ఈ సినిమాలో చూపించనున్నారు. కుటుంబ కథగా రూపొందుతున్న ఈ చిత్రంలో వాణి కపూర్, అపర్‌శక్తి తోబుట్టువులుగా కనిపించనున్నారు. వాణి కపూర్ నటించిన 'రైడ్2' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. నవంబర్ 15న విడుదల కానున్న ఈ సినిమాలో వాణి కపూర్ అజయ్ దేవగన్‌కు జోడీగా కనిపించనున్నారు.






## సల్మాన్-సూరజ్ భర్జాత్యా కాంబోలో..

'మైనే ప్యార్ కియా', 'హమ్ ఆప్ కే హై కౌన్'తోపాటు 'ప్రేమ్ రతన్ ధన్ పాయో' వంటి అత్యంత విజయవంతమైన చిత్రాలు అందించిన దర్శక-నట ద్వయం సూరజ్ భర్జాత్యా, సల్మాన్ ఖాన్. ఈ కాంబోలో మరో సినిమా రానుంది. 2015లో వచ్చిన 'ప్రేమ్ రతన్ ధన్ పాయో' వీరిద్దరి కాంబినేషన్‌లో చివరి సినిమా. ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ ఈ కాంబినేషన్ రిపీట్ అవుతుండటం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్న అంశం. భారీస్థాయిలో తెరకెక్కించనున్న ఈ ప్రాజెక్టు కోసం సల్మాన్ 26 నెలలు డేట్స్ ఇచ్చినట్టుగా బాలీవుడ్ టాక్. అయితే ఈ సినిమాకు సంబంధించి టైటిల్ కానీ, మిగతా నటీనటుల గురించి కానీ అధికారికంగా ప్రకటన రాలేదు.

ఇదిలా ఉండగా, కరణ్ జోహార్ రూపొందిస్తున్న ఓ చిత్రంతోపాటు మరికొన్ని సినిమాలు సల్మాన్ చేతిలో ఉన్నాయి.

## రాజమౌళి సినిమాలో నాగార్జున?

'నా సామిరంగ'తో డీసెంట్ హిట్ అందుకున్నారు నాగార్జున. ఈ వేడిలోనే శేఖర్‌కమ్ముల సినిమాను కూడా చకచకా పూర్తి చేసే పనిలో ఉన్నారాయన. ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న ఈ చిత్రంలో నాగార్జున అండర్‌వరల్డ్ డాన్‌గా కనిపించనున్నట్టు సమాచారం. ఈ చిత్రానికి 'ధారావి' అనే టైటిల్ ప్రస్తుతం ప్రచారంలో ఉంది. 'ధారావి' అనేది ముంబాయ్‌లోని ఓ ప్రాంతం. ఆ ప్రాంత నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని వినికిడి. ఇదిలావుంటే.. తమిళ దర్శకుడు నవీన్ దర్శకత్వంలో కూడా నాగ్ ఓ చిత్రం చేయనున్నారు. ఇది పూర్తిస్థాయి యాక్షన్ సినిమా రూపొందనుందని సమాచారం. అయితే, ఇది ఓటీటీ సినిమాగా రానుందని తెలిసింది. ఇక అన్నింటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. మహేశ్‌బాబుతో ఎస్.ఎస్.రాజమౌళి తెరకెక్కించనున్న చిత్రంలో నాగార్జున ఓ ప్రత్యేక పాత్ర పోషించనున్నట్టు తాజా సమాచారం. ఈ అంశంపై నాగార్జున, రాజమౌళిల మధ్య చర్చలు కూడా జరిగాయని ఫిల్మ్‌నగర్ టాక్. రాజమౌళి సినిమాలో నాగార్జున అనే వార్త నిజంగా అక్కినేని అభిమానులకు శుభవార్తే. ఏదేమైనా సిక్స్‌టీప్లస్‌లో కూడా యువహీరోలకు పోటీగా సినిమాలు చేసుకుంటూ దూసుకుపోతున్న నాగార్జునను అభినందించాల్సిందే.





## శ్రద్ధా దాస్ అందాల మెరుపులు..

# భూ తగాదాలతో వ్యక్తి దారుణ హత్య....

అల్మాయిపేట శివారులో ఘటన...

పోలీసుల అదుపులో నిందితుడు...

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**అందోలు, అక్షిత ప్రతినిధి:**

అందోలు మండలం అల్మాయిపేటకు చెందిన మునిరోద్దీన్ (50) అనే వ్యక్తి భూ తగాదాలతో హత్యకు గురైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్ఐ అరుణ్‌కుమార్ గౌడ్ తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. అల్మాయిపేటకు చెందిన ఇస్మాయిల్, ఖరీమ్‌లిద్దరూ అన్నదమ్ములు. ఖరీమ్ భార్య హయాబీ పేరిట అల్మాయిపేట శివారులో 1.30 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. ఈ భూమిలో తమకు వాటా ఉందని, ఉమ్మడి కుటుంబానికి సంబంధించిన ఆస్తి అంటూ ఇస్మాయిల్ కొడుకు మునిరోద్దీన్, హాయాబీ అల్లుడైన ఖమ్రోద్దీన్ అతని కొడుకు గఫర్‌ల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. గ్రామంలో నివాసం ఉంటున్న మునిరోద్దీన్, హైదరాబాద్‌లో స్థిరపడిన ఖమ్రోద్దీన్, అతని కొడుకు గఫర్‌లు అప్పడప్పుడు అల్మాయిపేట వద్దనున్న వ్యవసాయ భూమి వద్దకు వచ్చి సాగుచేయిస్తుండే వారు. భూమి విషయంలో గ్రతంలో పంచాయితీలు జరిగినా కొలిక్కి రాకపోవడంతో ఈ నెల 11వ తేదీన పోలీస్ స్టేషన్‌ను సైతం ఆశ్రయించారు. జోగిపేట పోలీసులు వారికి నచ్చజేప్పి గొడవలు పడకూడదని ఇరు కుటుంబీకులకు సముదాయించి పంపించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వచ్చిన గఫర్ పోలం పనులను చేయిస్తుండగా ఆదే భూమి వద్దకు మునిరోద్దీన్ వేళ్లడంతో గొడవకు దారి తీసింది. ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. దీంతో గఫర్ మునిరోద్దీన్‌పై దాడి చేయడంతో కింద పడిన అతని ముఖంపై బండరాళ్లు వేయడంతో మునిరోద్దీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న జోగిపేట సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్‌లు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుని భార్య జమురున్నిషా ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు. ఇదిలావుండగా హత్య జరిగిన ప్రదేశంలో గఫర్ ఒక్కడే ఉన్నాడా లేదా అతనికి ఎవరైన సహకరించారా అన్నది పోలీసులు విచారిస్తున్నారు.

## అనుమానాస్పదంగా మతిస్థిమితం లేని మహిళ మృతి:



**అక్షిత చిట్యాల:**

మతిస్థిమితం కోల్పోయిన మహిళ అనుమాన స్పదంగా కారు డిక్కీలో మృతి చెంది ఉన్న సంఘటన సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ మండలం, కేశరాజు పల్లి గ్రామానికి చెందిన ఆవుల ముత్తమ్మ (41) గత కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతుంది. మూడు రోజుల క్రితం చిట్యాల కు వచ్చి బిక్షాటన చేసుకుంటూ తిరుగుతుంది. ఈ క్రమంలో సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక బస్ స్టేషన్ సమీపంలో చిట్యాలకు చెందిన తోర్పునూరి రాజు పార్కింగ్ చేసి ఉన్న తన కారు (ఏపీ 16బిసి 1447) డిక్కీ తెరిచి ఉండడం గమనించి డోరు పూర్తిగా తెరిచి చూడగా అందులో మహిళ మృతి చెంది ఉండడం గమనించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు..

## లీలావతి సైన్స్ కథల పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థిని...!

అభినందించిన ప్రిన్సిపాల్ కృష్ణవేణి...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన లీలావతి ధవే సైన్స్ ఫిక్షన్ కథల పోటీలలో తెలంగాణ ఆదర్శ పాఠశాల బచ్చన్నపేటలో 8వ.తరగతి చదువుతున్న పి.సంజన అనే విద్యార్థినికి ప్రత్యేక బహుమతి లభించింది.తేది 11-2-2024 ఆదివారం నాడు హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో విజేతలను ప్రకటించారు.ఈరోజు ప్రార్థనా సమావేశంలో ప్రిన్సిపాల్ శ్రీమతి కె.కృష్ణవేణి , ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందిస్తూ బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అనే పుస్తకాన్ని బహుకరించడం జరిగింది.

# ఇంటర్మీడియట్ , పదో తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ పి ప్రావిణ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**




సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఇంటర్మీడియట్ పరీక్షకు 26 సెంటర్స్ లలో 12,620 మంది పరీక్షలకు హాజరవుతారని, అలాగే పదో తరగతి పరీక్షలకు 54 సెంటర్లలో 9455 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాస్తారని చెప్పారు.విద్యార్థులు దూర ప్రాంతాల నుండి ఆర్టీసి బస్సులలో పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సులను అందుబాటులో ఉంచాలని, పరీక్షా హాలులో విద్యార్థిని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్, ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని,ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని మందులతో అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, త్రాగునీటి వసతి, పరిశుభ్రత నిర్వహణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సూచించారు.ప్రశ్నాపత్రాలను పోలీసు బందొబస్తు ద్వారా పరీక్షా కేంద్రాలకు, పరీక్ష ముగిసిన తర్వాత పోస్టల్ శాఖకు జవాబు పత్రాలను సీల్ చేసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో తరలించాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు న విధులు నిర్వహించాలని, జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# దుండిగల్ తండా టూ లో రాంకీ. పరిశ్రమ ముందు తాండా వాసులు ధర్నా.

రాంకీ సంస్థ విడుదల చేస్తున్న కలుషిత జలాల ద్వారా గ్రౌండ్ వాటర్ తో రోగాల బారిన పడుతున్న పట్టించుకోరా..?

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



రాంకీ పరిశ్రమ నుండి విడుదల అవుతున్న కలుషిత జలాల ద్వారా గ్రౌండ్ వాటర్ పొల్యూట్ కావడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ తాండా టూ లో తాండావాసులు సోమవారం హన్మంత్ నాయక్,ప్రవీణ్ నాయక్,కుమార్ నాయక్ ఆధ్వర్యంలో రాంకీ కంపెనీ ముందు ధర్నా చేపట్టారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంకీ పరిశ్రమ అనుమతి లేకుండా కలుషిత జలాలను బోర్ల ద్వారా భూగర్భంలోకి పంపడం వలన గ్రౌండ్ వాటర్ కలుషితం అవుతున్నాయన్నారు,కలిషిత జలాల వల్ల ప్రజలు చర్మవ్యాధులతోపాటు, కిడ్నీ,అలర్జీ,స్త్రీ లు గర్భకోస వ్యాధితో బాధపడుతున్నారన్నారు,తాగునీటి సమస్య వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తాండావాసులు ఆందోళన వ్యక్తం చేశారు,20 సంవచ్చరాలుగా ఆందోళన చేస్తున్న అధికారులు గాని పరిశ్రమ యాజమాన్యం కాని పట్టించుకోవడంలేదని ఆందోళన చెందుతున్నారు. పవర్ ప్లాంట్ తొ తాండా వాసులకు ప్రమాదం జరుగుతున్నది. తొలగించే వరకు పోరాటం చేస్తాం..పరిశ్రమలో నూతనంగా నిర్మిస్తున్న పవర్ ప్లాంట్ నిలిపివేయాలని,పవర్ ప్లాంట్ పనులు ఆపేవరకు పోరాటం కొనసాగిస్తామని,ఎటువంటి అనుమతి లేకుండా పవర్ ప్లాంట్ ను స్థాపిస్తున్న మున్సిపల్ అధికారాలు పట్టుంచుకోవడం లేదని శాంతి యుతంగా పరిశ్రమ ముందు ధర్నా చేస్తుంటే పోలీలు అక్రమ కేసులు బనాయిస్తున్నారని పరోక్షంగా పోలీస్ లు యాజమాన్యానికి సహకరిస్తున్నారని ఆందోళనకు దిగారు...




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించాలని సంతకాల సేకరణ




వార్త 5లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 13 ఫిబ్రవరి 2024 పేజీలు : 8




## బిఆర్ఎస్ పోరాటంతోనే కృష్ణా జలాలపై కాంగ్రెస్ తీర్మానం

కృష్ణా జలాల వివాదం అనేది తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య

కాంగ్రెస్ పార్టీకి కేంద్రంతో లోపాయికార ఒప్పందం ఉంది

ఏపీ నేతలకు కాంగ్రెస్ నేతలు ఏజెంట్లుగా మారారు


కాంగ్రెస్ నేతల చేతకానితనం వల్లే కృష్ణా జలాలపై హక్కుని కోల్పోయాం

జలాల విషయంలో కేంద్రంపై పోరాడాల్సింది పోయి మా పై ఎదురు దాడి చేయడం దురదృష్టకరం

సీఎం, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదు

కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది.

సభ కు ఉమ్మడి నల్గొండ ,ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు భారీగా హాజరవుతారు



వార్త 2లో

# జిల్లాకు చెందిన 28 మంది ఎంపిడీఓలు రిలీవ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



జిల్లా కు చెందిన పలువురు ఎంపిడిఓలు బదిలీ కాగా వారిని సోమవారం సాయంత్రం జిల్లా పరిషత్ కార్యనిర్వాహక అధికా రి ఎన్. ప్రేంకరణ్ రెడ్డి వారిని విధుల నుండి రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు అందజేశారు. నల్లగొండ జిల్లా నుండి సుమారు 28 మంది ఎంపిడిఓలు సంగారెడ్డి, మెదక్, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, కల్వకుర్తి జిల్లాలకు బదిలీ అయ్యారు. వారందరని రిలీవ్ చేశారు. రిలీవ్ అయిన వారందరు కొన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో సూపరింటెండెంట్లకు, మరి కొన్ని మండలాల్లో ఎంపీఓలకు చార్జి అప్పగించారు.



# భారతీయ సంస్కృతిని కాపాడాలి - వెంకయ్య నాయుడు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

కుటుంబ వ్యవస్థ ను కాపాడుతూ భారతీయ సంస్కృతి ని కాపాడాలని మాజీ ఉప రాష్ట్రపతి, పద్మ విభూషణ్ అవార్డు గ్రహిత ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. సోమవారం రోజు గచ్చిబౌలి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో గల ...మిగతా 2లో



## గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: యుగంధర్ రెడ్డి

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్యారంటీలో భాగంగా సోమవారం ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్లోలో గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుండి విద్యుత్ అధికారులతో కలిసి కరెంట్ బిల్,సంబంధిత పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, చెన్నయ్య, రాజు,సత్యం,నాగేష్,విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.





## సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది

వార్త 8లో



## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న వాటి పరిష్కారానికి కృషి చేస్తాం. వి.జగదీశ్వర్ గౌడ్

వార్త 8లో



## ఉచిత వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

వార్త 8లో

# బిఆర్ఎస్ పోరాటంతోనే కృష్ణా జలాలపై కాంగ్రెస్ తీర్మానం



**కృష్ణా జలాల వివాదం అనేది తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య**

**కాంగ్రెస్ పార్టీకి కేంద్రంతో లోపాయికార ఒప్పందం ఉంది**

**ఏపీ నేతలకు కాంగ్రెస్ నేతలు ఏజెంట్లుగా మారారు**

**కాంగ్రెస్ నేతల చేతకానితనం వల్లే కృష్ణా జలాలపై హక్కుని కోల్పోయాం**

**జలాల విషయంలో కేంద్రంపై పోరాడాల్సింది పోయి మా పై ఎదురు దాడి చేయడం దురదృష్టకరం**

**సీఎం, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదు**

**కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. లిరేపటి సభ కు ఉమ్మడి నల్గొండ ,ఖమ్మం,మహబూభ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు భారీగా హాజరవుతారు**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని తనం వల్లే,కృష్ణా నది ప్రాజెక్టుల హక్కులను కోల్పోయామని మాజీ మంత్రి ,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు.క్రిష్ణా నది పై అన్న ప్రాజెక్టుల సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు రేపు నల్లగొండ లో బిఆర్ఎస్ తలపెట్టిన ఛలో నల్లగొండభారీ బహిరంగ సభ స్థలి ని మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, గాధరి కిషోర్ కుమార్,



జీవన్ రెడ్డి, రవీంద్ర కుమార్ , చిరుమర్తి లింగయ్య తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో కలసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా. మాట్లాడిన ఆయన ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు భారీగా హాజరవుతారని అన్నారు. కేసీఆర్ సభ కొసం క్రిష్ణా పరివాహక ప్రాంత రైతులు, ప్రజలు ఆత్రుత గా ఎదురు చూస్తున్నారని అన్నారు. సభ కు లక్షలాది గా తరలిరావడం కోసం స్వచ్ఛందంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని అన్నారు .కాంగ్రెస్ పార్టీకి కేంద్రంతో లోపాయకారి ఒప్పందం ఉందని ఆరోపిం చారు. కాంగ్రెస్ సీఎం, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదనీ ప్రశ్నించారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపీ వస్తే మేమే తరిమామని అన్నారు.కృష్ణా జలాల వివాదం అనేది తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య గా అభివర్ణించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్ననాల్లు కృష్ణానదీ ప్రాజెక్టులు మా కంట్రోల్ లోనే ఉన్నాయనీ పేర్కొన్నారు.కృష్ణా జాలల హక్కులను కేఆర్ఎంబీకి



అప్పజెప్పుదాన్ని ఏపి ప్రభుత్వం ఒప్పుకున్నా... అప్పటి బీఆర్ఎస్ సర్కార్ ఒప్పుకోలేదన్నారు.కాంగ్రెస్ నేతలు ఏపి నేతలకు ఏజెంట్ లు గా మారారని ఫైర్ అయ్యారు.కాంగ్రెస్ నేతలు తెలంగాణ ద్రోహులుగా మారారని పేర్కొన్నారు.కృష్ణ జలాల హక్కు విషయంలో కేంద్రం పై పోరాడాల్సింది పోయి కాంగ్రెస్ నేతలు మాపై ఎదురుదాడి చేయడం దురదృష్టకరం అన్నారు.

కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబీకి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసిందని అన్నారు.కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది అన్నారు. తెలంగాణ ప్రజలు మరోసారి నీటి కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి తలెత్తింది అన్నారు.





# భారతీయ సంస్కృతి ని కాపాడాలి - వెంకయ్య నాయుడు



(మొదటి పేజీ తరువాయి)

అన్వయ కన్వీన్షన్ హల్ లో సుజనా చౌదరి, డాక్టర్ కామినేని శ్రీనివాస్ లు వెంకయ్య నాయుడు ను ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ అభినందన సభలో అయన మాట్లాడుతు నేటి రాజకీయ%శీ% లో చాలా మార్పులు వచ్చాయని, మంచి నాయకులను ఎన్నుకోవాలని, అప్పుడే మన సమాజం బాగుంటుందని సమాజ బాగుకోసం పాటు పడాలని సూచించారు. నేటి పిల్లలు సృజనాత్మకథను కోల్పోయి, ఆర్టిఫిషియల్ గా తయారవుతున్నారని, చిన్నప్పటి నుండే సంస్కృతి, సాంప్రదాయాల గురించి నేర్పించాలని, దేశాన్ని, తల్లితండ్రులను ప్రేమించేలా నేర్పించాలన్నారు. ఎలక్ట్రానికి వస్తువులకు దూరంగా ఉండాలని సూచించారు. నిరాడంబరుడు, స్నేహ శీలి, అయిన వెంకయ్య నాయుడు లాంటి గొప్ప వ్యక్తులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కేంద్ర సహాయ మంత్రి కిషన్ రెడ్డి, రాజ్య సభ సభ్యులు సుజనా చౌదరి, సినీనటులు, మాజీ ఎంపి మురళిమోహన్, కెవిపి రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో ప్రారంభమైన భక్త రామధాసు జయంతి ఉత్సవాలు

**-భక్త రామధాసు ను పట్టించుకోని పాలకులు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



భక్త రామధాసు (కంచర్ల గోపన్న) జన్మించిన నేలకొండపల్లి గ్రామంలో శ్రీ రామధాసు 391 వ జయంతి ఉత్సవాలు సోమవారం ప్రారంభమైనాయి.నాడు భద్రాచలంలో రామాలయం నిర్మాణానికి ప్రభుత్వ నిధులు ఖర్చుచేశారు.అనంతరం జైలు జీవీతం అనుభవించారు. అంతటి రామ భక్తుడు వాగ్గేయ కారుడిని నేటి పాలకులు విస్మరించారు.ఆయన పుట్టిన నేలకొండపల్లిలో జయంతి ఉత్సవాలు నామమాత్రం గా ప్రారంభమైనాయి.గతంలో పాలేరు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించిన మంత్రులు రాంరెడ్డి వెంకట రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు లు అంగరంగ వైభవంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు.గతంతో మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు హయాంలో భక్త రామధాసు కళా వేధిక శంఖుస్థాపన చేసి కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు.ఐదేండ్లు గడిచినా ఆ నిర్మాణం ఇప్పటీకి పూర్తి కాలేదు.ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా జయంతి ఉత్సవాలకు ఏ ఓక్క మంత్రి కుడా హాజరు కావటం లేదు.భద్రాద్రి దేవ స్థానం ఆధ్వర్యంలో స్థానికుల సహాకారాంతో నిన్న జయంతి ఉత్సవాలు ప్రారంభమైనాయి.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించాలి...!





జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.జనగామ మండలం చీట కోడూరు గ్రామానికి చెందిన కె.మోహన్ రెడ్డి, తమ పక్క భూమిలో నిబంధనలకు విరుద్ధంగా సెల్ టవర్ నిర్మిస్తున్నారని అట్టి సెల్ టవర్ ను తీసివేయాలని దరఖాస్తు చేశారు,తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జనగాం జిల్లా వారు స్టేషన్ ఘన్ పుర్ మండలం ఇప్పగూడెం గ్రామ పరిధిలో ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరుగు చింత గట్టు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తుల కాలక్షేపం నిమిత్తం సాంస్కృతిక కార్యక్రమా లు ఏర్పాటు చేయాలని కోరారు. గుంటి రాజమ్మ , భర్త గట్టయ్య గ్రామం నమిలిగొండ మండలం స్టేషన్ ఘన్ పూర్.ఉప్పుగల్ గ్రామ శివారులో గల తమ భూమిలో తమకు తెలియకుండానే, తమ అనుమతి లేకుండానే వేరే వారు బోరు వేశారని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.జక్కు రవీందర్ , తండ్రి రంగా రెడ్డి, గ్రామం వడిచెర్ల, మండలం లింగాల ఘన్ పూర్.తనకు 20 సంవత్సరాల క్రితం జరిగిన ఆక్సిడెంట్ లో రెండు కాళ్ళు చచ్చు పడ్డాయని, అధికారులు విచారణ జరిపి తనకి వికలాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరారు.వంగ మైసయ్య , తండ్రి యాదగిరి, గ్రామం జనగాం, మండలం జనగాం.అంత్యోదయ కార్డు కొరకు దరఖాస్తు చేశానని, తనకి 35కిలోల రేషన్ బియ్యం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేశారు. దేశగాని సోమయ్య %ం/శీ% సాయిలు, గ్రామం ముత్తారం మండలం పాలకుర్తి.నేను రెండు సార్లు రైతు బంధు తీసుకున్నాను. నా పట్టా భూమిని తెలంగాణ పాసుబుక్ ఉండగా నాకు తెలియకుండానే అక్రమంగా ఇతరుల పేరు పైన మార్పిడి చేశారు. ఈ భూమి అక్రమ మార్పిడి పై సమగ్ర విచారణ జరిపి నాకు న్యాయం చేయాలని కోరారు.

# ఘనంగా కూకట్ పల్లి జనసేన ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు...




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

నిరంతర ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ,గెలుపైనా,ఓటమైనా ప్రజలతోనే నా జీవనం అంటూ జన సైనికులందరిలో స్ఫూర్తిని నింపుతూ ముందుకు సాగుతున్న కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కెపిహెచ్బి కాలనీలోని 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ లో జరిగిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన్మదిన వేడుకలకు జనసేన పార్టీకి చెందిన నాయకులు, వీర మహిళలు,మీడియా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్ ఎల్.ఓ.సి పత్రాలు అందజేసిన జగదీశ్వర్ గౌడ్.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ వాస్తవ్యులు జి.శ్రీనివాస్ రెడ్డి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి సీ.ఎం.ఆర్.ఎఫ్ ఎల్.ఓ.సి ద్వారా మంజూరైన 1,25,000/- లక్ష ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,మందుల శివకుమార్ తదితరులు ఉన్నారు.

# చెరువు బఫర్ జోన్ లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోండి - మిద్దెల మల్లారెడ్డి



**, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**



శేరిలింగంపల్లి మండల పరిధిలో గల హాఫిజ్ పేట్ డివిజన్ పరిధిలో ని బచ్చుకుంటలో లోగల వాకింగ్ ట్రాక్ ను ఆనుకొని ఉన్న బఫర్ జోన్ లో ఓ వ్యక్తి అక్రమంగా ఇంటి నిర్మాణం చేస్తున్నాడని దీన్ని ఆపాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజావాణి మొదటి రోజే పిర్యాదు చేశామని, ఇరిగేషన్ శాఖ అధికారులకు పిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ప్రశ్నించారు.ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో అనుమతులతో కూడిన చెరువుల కబ్జాలను, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని, ఈ అక్రమ కట్టడానికి జిహెచ్ఎంసి అధికారులు అనుమతులు కూడా ఇచ్చారని, గత ప్రభుత్వాలను నిందించడం కాదు ఇప్పుడు జరుగుతున్న చెరువుల ఆక్రమణలను అడ్డుకోవాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు. కానీ రెవెన్యూ శాఖ అధికారి ఆర్.ఐ శ్రీనివాస్ కూడా నేను ఎలాంటి చర్య తీసుకోలెనని, కేవలం ఇరిగేషన్ శాఖ వారు మాత్రమే అడ్డుకుంటారని, ఇరిగేషన్ శాఖ వారు మా వద్ద స్టాఫ్ లేదని కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలా అన్ని శాఖల సిబ్బంది అధికారులలో సమన్వయం లేకపోవడం వలన అక్రమ నిర్మాణదారులకు వరంగా మారిందని, నిన్నటి గురించి ఆలోచన చేయడం కన్నా ఇప్పుడు జరుగుతున్న అక్రమాల గురించి పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు తమ వంతు సామాజిక బాధ్యతగా ముందుకు సాగి చెరువులను భావితరాలకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కోరుతున్నట్లు అయన తెలిపారు.

# ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**-ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి- సరిత**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం రంగనాయకుల గుట్ట ఆవరణలో శివ నాగేంద్ర స్వామి ఆలయంలో మార్కండేయ జయంతి సందర్భంగా అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.అనంతరం మార్కండేయ పూజ జరిపించారు.ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి - సరిత దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాధ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలొ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు బొమ్మ రాజేశ్వరరావు పెండెం జనార్ధన్ బండారు శ్రీనివాసరావు రచ్చ శ్రీను దుస్సా సత్యనారాయణ పిల్లలు మరి కొండలరావు ఇంజమూరు సంధ్యారాణి పులిపాటి సంపత్ కుమార్ చందా వీరభద్రమ్ రచ్చ శ్రీనివాసరావు గుడ్ల శ్రీను పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం చేయకుండా రంగనాయక సాగర్ నీళ్ళు అన్ని కుంటలు చెరువులు నింపి రైతులను ఆదుకోవాలి!





**- జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ బి.ఆర్.ఎస్ నాయకులు**

**చిన్నకోడూర్ ఫిబ్రవరి 12 అక్షిత న్యూస్:**

చిన్నకోడూర్ మండలంలోని రంగనాయక సాగర్ నీళ్ళు వ్యవసాయ అవసరాలకు కోసం ఇంచార్జ్ మంత్రి 20 రోజుల క్రితం కుడి ఎడమ కాలువలకు గేట్లు తీస్తే నేటికి కూడ కొన్ని చెరువు కుంట్టలలోకి నీళు ్ళ రావడం లేదని చిన్నకోడూర్, గంగాపూర్ రైతులు పల్లగుట్ట వద్ద నీటి పారుదల కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నకోడూరు బెల్లంకుంట కరణాలకుంట తో పాటుగా గంగాపూర్ చెరువుల క్రింద రైతులు వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని అన్నారు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి నీళ్లు వదలకుంటే రైతుల పంట పూర్తిగా ఎండిపోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి రాజిరెడ్డి,రాగిరి రామ్, లాల్ గోపాల్, దేవయ్య, నరసయ్య, కిష్టయ్య, గోపయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలి: బల్దియా ఇన్ చార్జి కమీషనర్ రాధికా గుప్తా





**వరంగల్, అక్షిత బ్యూరో:**

పన్ను వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలని బల్దియా ఇన్ చార్జి కమీషనర్ రాధికా గుప్తా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్ లో రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్ల పై నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఇన్ చార్జి కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ల వారిగా బిల్ కలెక్టర్ ల వసూళ్ల పురోగతిని ఇన్ చార్జి కమీషనర్ సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి బిల్ కలెక్టర్ కు రోజు వారి వసూళ్ల లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, పన్ను లు చెల్లించని వారికి రెడ్ నోటీసులు అందజేయాలని,రాబోవు 10 రోజులు పన్ను వసూళ్లకు అత్యంత కీలకం అని అధికారులు, సిబ్బంది బాధ్యత గా వసూళ్లు జరపాలని, బకాయిలు ఉన్న 100 మంది జాబితా తయారు చేసుకొని వసూళ్లు చేయాలని, ప్రతి రోజూ పన్ను వసూళ్ల పై సమీక్షించడం జరుగుతుందని, వసూళ్ల సంబంధ రిపోర్ట్ ప్రతి నిత్యం అందజేయాలని, పన్నులు చెల్లించని ప్రభుత్వ ఆస్తులకు రెడ్ నోటీసులు జారీ చేయాలని, ప్రతి బిల్ కలెక్టర్ ప్రతి రోజు 10-15 లక్షలు వసూళ్లు సాధిస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చునని అన్నారు. మొత్తం పన్ను వసూళ్ల లక్ష్యం 102 కోట్ల 55 లక్షలు కాగా ఇప్పటి వరకు 51 కోట్ల 68 లక్షల వసూళ్లు సాధించామని, బకాయి ఉన్న లక్ష్యాన్ని సాధిస్తామని ఇంచార్జి కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ లు అనిసుర్ రషీద్,రవీందర్ యాదవ్,డిప్యూటీ కమిషనర్ రవీందర్,ఆర్ ఓ లు యుసుఫోద్దిన్ సుదర్శన్ షహాజాది బేగం,శ్రీనివాస్ తో పాల్గొన్నారు.

# వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం ఫంక్షన్ హాల్ ను నిర్మించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

వివేకానందనగర్ కాలనీలోని వివేకానందనగర్ రిక్రియేషన్ సెంటర్ ఆవరణలో దివంగత నేత వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం సంగీత్ నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తన సొంత నిధులతో ఫంక్షన్ హాల్ను నిర్మించారు. సోమవారం శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ తన తండ్రిగారైన వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం ఫంక్షన్ హాల్ నిర్మించడం సంతోషంగా ఉందని అన్నారు. వివేకానంద నగర్ కాలనీ దినదిన అభివృద్ధి చెందుతున్న దృశ్య కాలనీవాసులు అందరికీ ఈ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధికి తోడ్పటుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానికంగా రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృశ్యా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నిర్మించిన ఫంక్షన్ హాల్ ను కాలనీ సభ్యులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, సెక్రటరీ నాదెళ్ల వెంకటేశ్వర రావు, శివ ప్రసాద్, కమిటీ సభ్యులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగపరచుకోండి. వెంకటేష్ శెట్టి.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వం ప్రజల కోసం అందజేస్తున్న పథకాలను స్వదియోగపరచుకొని లబ్ధి పొందాలని విద్యుత్ అధికారి ఏ.ఈ శరత్ బాబు పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ శెట్టి తో కలిసి ప్రభుత్వ పథకాల్లో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కోసం సోమవారం కూకట్ పల్లి డివిజన్ దీనిబంధు కాలనీ స్వీట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన మీటర్కు ఫోన్ నెంబర్ అనుసంధానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. బస్తి వాసులు పాల్గొని మీటర్ నెంబర్ కు ఆధార్, రేషన్ కార్డ్ నెంబర్ మొబైల్ నెంబర్ కు అనుసంధానం చేసుకున్నారు. విద్యుత్ సిబ్బందికి సహకరించి ప్రతి ఒక్కరు ఫోన్ నెంబర్ లింక్ చేసుకొని 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ శరత్ బాబు, లైన్మెన్ ఓబులేష్, వెంకటేష్ శెట్టి,విద్యుత్ శాఖ అధికారులు,బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే నరేంద్ర మోదీ ధ్యేయం..

**శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

భారత్ వికసిత సంకల్ప్ యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి అక్కడనే లబ్ధిచేకూర్చుట ధ్యేయంగా లింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి పథంలో నడిపించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ పథకాలతో పేద ,మధ్యతరగతి వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారనీ అన్నారు, మహిళల కోసం ఉజ్వల యోజన, పీఎం స్వనిధి, పేద ప్రజల ఆరోగ్యం కోసం పీఎం సురక్ష బీమా, ఆయుష్మాన్ భారత్ , చిరు వ్యాపారులు కోసం ముద్ర లోన్, చేతి వృత్తులు వారికోసం విశ్వకర్మ యోజన, ఆధార్ అప్డేట్స్ వంటి అనేక కేంద్ర పథకాలు అందరికీ అందాలనే సదుద్దేశంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అర్హత ఉన్నవారికి లబ్ధి చేకూరేలా చేయడం ఎంతో మందికి ఉపయోగకరమని అన్నారు,ఈ కార్యక్రమాన్ని అన్ని కాలనీలు, బస్తిలలో నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ రాము , డివిజన్ అధ్యక్షులు రాజు శెట్టి, రమేష్ , నరసింహ , శ్రీను , అజయ్ , విజయలక్ష్మి , శ్యామ్, అఖిల్, ఆంజనేయులు,మీన, జ్యోతి, సుజాత ,సుస్మిత,రాజేష్, స్వాతి, కౌసల్య ,సుభాష్ , కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించాలని సంతకాల సేకరణ

**-సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని**

**-టిడిపి నాయకులు కేతినేని హరీశ్ బిఅర్ ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య**

ఖమ్మం/అక్షిత బ్యూరో :

నటసార్వభౌమ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశం నలువైపులా చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు కి భారతరత్న ప్రకటించాలని ఖమ్మం పట్టణంలోని టిడిపి జిల్లా కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ టిడిపి జిల్లా సీనియర్ నాయకులు కేతిరెడ్డి హరీష్ బిఅర్ ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ పాల్గొని ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సినీ రంగంలోనే కాదు రాజకీయంగా కూడా బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేసిన నాయకుడు ఎన్టీఆర్. పట్వారి వ్యవస్థను రద్దుచేసి సామాన్యులకు సైతం భూమిపై హక్కును కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు ఆయనకు భారత రత్న ప్రకటించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిఅర్ ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ సినీ రంగంలో ఎన్నో పాత్రలు పోషించి సినీ రంగానికి వన్నె తీసుకొచ్చిన నటుడు నందమూరి తారక రామారావు అదేవిధంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఖండాలు దాటించి తెలుగువారి శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు ఆరు నెలల్లో పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చి పేదవాడికి కూడు గుడ్డ ఇల్లు అనే నినాదంతో బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచి పేద ప్రజల పక్షాన పరిపాలన కొనసాగించిన నాయకుడు ఎన్టీ రామారావు అని కాబట్టి ఇలాంటి మహనీయుడికి భారతరత్న ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ టిడిపి సీనియర్ నాయకులు కేతినేని హరీష్ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణచైతన్య మిక్కిలినేని మంజుల నరేందర్మొహమ్మద్ అశ్రిఫ్ కన్నేటి పృథ్వి కూచిపూడి బాలు కొలికొండ మురళి నాగండ్ల లక్ష్మణ్ సీతారాములు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఏ క్యాలండర్ ఆవిష్కరణ




మరిపెడ అక్షిత ప్రతినిధి:-

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోషియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన సంవత్సర క్యాంలెండర్ ను సోమవారం మరిపెడ మండల ఎస్ హెచ్ వో షేక్ తాహేర్ బాబా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణాలో ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల సాధన వారి గుర్తింపునకు ఏర్పాటు చేసిన యూనియన్ ఈ యూనియన్ అని గిరిజన, బంజార, అటవీ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటంలో ట్రైబల్ జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు. అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వం అన్ని విధాల సహాయసాకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలలో రాష్ట్ర నాయకుడు బోడ శ్రీను నాయక్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ తిరుపతి నాయక్ కార్యవర్గసభ్యులు శ్రీకుమార్ నాయక్ , ప్రవీణ్ నాయక్ మరిపెడ జర్నలిస్టు బోడపట్ల వెంకన్న,బోడ బాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నూతన సాంకేతిక పద్ధతలు పాటించాలి




గరిడేపల్లి అక్షిత న్యూస్.

కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో సోమవారం నాడు రైతు సద్దస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు కేవీకే ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ.డి.నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా డా. ఉద్ధం సింగ్ గౌతం, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్), ఐసిఏఆర్-న్యూ ఢిల్లీ వారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసినవి మరియు వివిధ కంపెనీలు, వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించి తిలకించారు. తదుపరివారు మాట్లాడుతూ పురుగు మందుల అవశేషాలు లేని ఉత్పత్తులను సాధించడానికి మరియు సాగు ఖర్చులను తగ్గించడానికి రైతులు కృషీ చేయాలి అని అన్నారు. వ్యవసాయాన్ని ఒక వ్యాపారంగా చూడాలని రైతులకి తెలిపారు. రైతుల ఉత్పతులు స్థానిక మార్కెట్లలో విక్రయించే బదులు వారి స్వంత ఉత్పత్తులను ఎఫ్ పి ఓ ద్వారా ఎగుమతి చేయాలని అన్నారు మరియు ఆన్లైన్ ప్లాట్ఫారమ్లతో టైఅప్ చేయడానికి కృషీ చేస్తాం అన్నారు. మిలినియర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డ్స్ ను డి.డి.జి ముఖ్య అతిథిలు తెలంగాణ చెందిన రైతులకి ఇవ్వడం జరిగింది. గడ్డిపల్లి కే . వి.కే శాస్త్రవేత్తలు తయారుచేసిన కే . వి.కే 2023-24 ప్రోగ్రామ్స్, జీవన ఎరువులు, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు మరియు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల కరదీపకలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఐ కార్ - ఆటరీ, హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ షేక్. ఎన్. మీరా గౌరవ అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతు వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి వాతావరణాన్ని తట్టుకునే పంటల వైపు రైతులు మళ్ళలి అని అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానాలు వలన రైతులకి నెల, నెల ఆదాయం వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యం. స్నేహలత సైర్డ్ కేవీకే సెక్రటరీ వారు పాల్గొని కే.వీ.కే శాస్త్రవేత్తలు రైతుల కోసం చేసే శిక్షణ కార్యక్రమాల గురించి విచ్చేసిన రైతులకు తెలిపారు. తరువాత ప్రకృతి వ్యవసాయం పై అవగాహణ మరియు అధిక సాంద్రత ప్రత్తి సాగుపైన రైతులతో చర్చా గోష్టిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ కార్ - ఆటరీ, హైదరాబాద్ నుండి సీనియర్ సైంటిస్ట్ లు డా.జె.వి.ప్రసాద్- ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా.ఎ.ఆర్. రెడ్డి- ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు డా. బి. మాలతి- సైర్డ్ కేవీకే సెక్రటరీ డాక్టర్. ఎం. స్నేహలత మరియు బోర్డు సభ్యులు శ్రీమతి ఘంటా లక్ష్మి రెడ్డి, డాక్టర్. కె. ప్రతాప్ రెడ్డి, బి. వెంకటేశ్వర్ రావు, జి.అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. దక్షిణ తెలంగాణ చెందిన కే.వి.కేల శాస్త్రవేత్తలు మరియు రైతులు వివిధ కంపెనీల నుంచి విచ్చేసిన అధికారులు, రైతు సోదరులు, లయోలా అకాడమీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దశదిన కర్మకు కేజే ఫౌండేషన్ చైర్మన్ కటకం వేణు చేయూత

గరిడేపల్లి అక్షిత న్యూస్.

గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో నిరుపేద మంగళి కుటుంబానికి చెందిన మిడిసినమెట్ల కృష్ణయ్య గత వారం రోజుల క్రితం యాక్సిడెంట్ లో మరణించారు. ఇట్టి నిరుపేద కుటుంబానికి కేజే (కటకం జోగయ్య) ఫౌండేషన్ చేయూత వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు కటకం జోగయ్య చిన్న కుమారుడు కటకం వేణు చేతుల మీదుగా 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఇట్టి మెడిసిన్ మెట్ల కృష్ణయ్య అకాల మరణంతో వారి కుటుంబానికిసహాయ సహకారిగా ఆవుల నాగయ్య 50 కేజీల బియ్యం అందజేశారు. నక్క మట్టయ్య నూనె డబ్బాను అందించడం జరిగింది. కానుగు పెద్ద సైదులు, నూనె డబ్బా అందించడం జరిగింది. వీరితోపాటు వచ్చిన వాళ్లు కూడా వారికి సహాయం చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం వేణు, నక్క మట్టయ్య, ఏడిపాల సత్యనారాయణ రెడ్డి, కోడి మల్లయ్య, ఆవుల నాగయ్య, పోలంపల్లి సైదులు, అల్లుబెల్లి దేవి రెడ్డి, చాముకురి సుధాకర్, చామకురి అబ్బులు, మంగ ప్రభాకర్, కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సదానంతరం ఇంటికి పెద్ద దిక్కు అయినటువంటి కృష్ణయ్యను కోల్పోయిన కుటుంబానికి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ కుటుంబానికి అండగా మేము తోడుగా నిలబడుతూ ఉంటాము అని మాటలు చెప్పడమే కాకోకుండా ఎవరికి తోచిన స్థాయిలో వారు చేసిన ఆర్థిక సహాయ సహకారానికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కృష్ణయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# కార్య వర్గం ఎన్నిక

పటాన్ చెరు అక్షిత ప్రతినిధి.. సోమవారం రోజున పటాన్ చెరు పద్మశాలి సంఘం కు నూతన కార్యవర్గం ను ఎన్నుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులుగా మళ్లీ సీతా వైద్యం కిషోర్ కు పద్మశాలి కులబాంధవులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నుకున్న సందర్భంగా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం తరఫునుంచి మార్కండేయ స్వామి జయంతి ఉత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాల్గొనీ నూతన కార్యవర్గం ను ప్రకటించారు అద్యక్షులు గా పటాన్ చెరు పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సీతా వైద్యం కిషోర్ నేత వై. వెంకటరమణ ప్రధాన కార్యదర్శి ఎస్ వి సత్యనారాయణ ప్రధాన సలహాదారుడు చీత జ్ఞానేశ్వర్ ఉపాధ్యక్షుడు జక్క సంగమేష్ ట్రెజరర్ మదాస్ రమేష్ జాయింట్ సెక్రటరీ దండి వేణుగోపాల్ ముఖ్య సలహాదారుడు సగ్గం నరసింహులు ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మచంద్రకాంత్ జాయింట్ సెక్రెటరీ అప్పం శ్రీనివాస్ ఎస్.వి అరుణ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వర్కల బసవలింగం కందగట్ల వినోద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ వి మురళి ఆకురాతి నాగేశ్వరరావు, జొన్న మంద్ర గిరిబాబు కార్య నిర్వాహకులు భోగ శ్రీశైలం, కొత్త ఇంటి సూర్యనారాయణ ఎన్ రామదాస్ భోగ మల్లేశం పల్నాటి వెంకటేశం ఈ కార్యక్రమంలో పద్మశాలి నూతన కార్యవర్గం కుటుంబ సభ్యులతో సహా అందరూ పాల్గొనడం జరిగినది.




# కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి తరలి రండి

## యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి కురుమలు అధిక సంఖ్యలో తరలి రావాలని యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు, రాష్ట్ర కార్యదర్శి డోకె బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడారు . ఫిబ్రవరి 18 న మధ్యాహ్నం రెండు గంటలకు కోకాపేట సెజ్ లో కురుమల ఆత్మగౌరవ భవనం (దొడ్డి కొమురయ్య భవన్) ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర రవాణా , బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం లు హాజరవుతారని వారన్నారు. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో, ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాన్ని కురుమ కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కురుమలు, షెఫర్డ్స్, కురుమ కుల పెద్దలు అధిక సంఖ్యలో హాజరై, ప్రారంభోత్సవ కార్యక్రమం ను విజయవంతం చేయాలని వారు కోరారు.




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వపరి పాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది విద్యార్థులే ఉపాధ్యాయులు మరియు ఉన్నత అధికారులు అయి తమ సహచర విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తిలో ప్రతిభను కనబరిచారు,ఇందులో ప్రధానోపాధ్యాయులుగా కేశబోయిన రూప,విద్యాశాఖ మంత్రిగా సిహెచ్ రేఖ,డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ టి శివాజీ,ఎడ్యుకేషన్ సెక్రటరీ బి జ్యోతిరాజ్,కలెక్టర్ గా ఎస్ రాధిక, జాయింట్ కలెక్టర్గా ఆర్ వాసు,ఆర్జెడి గా కే జాషువా,డి.ఈ.ఓ.గా పి శివాని, డిప్యూటీ డి.ఈ.ఓ.గా కృష్ణవేణి, ఎండిఓగా అక్షయ,ఎమ్మార్వో గా డి అశ్విని,ఎం.ఈ.ఓ.గా ఆర్ అన్నపూర్ణ, వైద్యాధికారులుగా అఖిల,చంద్రిక మరియు వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గా వ్యవహరించి విద్యార్థులకు పాఠ్యాంశ బోధన గా వించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. అబ్బాస్ అలీ ఉపాధ్యాయులు శ్రీనివాస రావు,కవిత,నీల్యా, అంకిరెడ్డి,ప్రవీణ,సురేష్ కుమార్, మునేశ్వరి, శోభ,పార్వతి,వాజిద్ అలీ, చంద్రకళ,శేఖర్ రెడ్డి,సోమలి ంగం, శ్రీనయ్య,సహదేవ,హిమబిందు, లలిత,హుస్సేన్,సైదా పాల్గొన్నారు.

## భువనగిరి హాస్టల్ ని సందర్శించిన మేడి ప్రియదర్శిని

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఇటీవల భువనగిరి సాంఘిక సంక్షేమ హాస్టల్ లో భవ్య, వైష్ణవి అనే ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఆ హాస్టల్ ని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని సందర్శించింది. ఆ పిల్లలిద్దరూ ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చింది ?, అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయి అనే విషయాలను ఆరా తీసింది.అనంతరం భవ్య, వైష్ణవి తల్లితండ్రులను కలిసి వాళ్లకు ధైర్యం చెప్పింది. ఆ తర్వాత ఆమె మీడియా తో మాట్లాడుతూ 'భవ్య , వైష్ణవి లు చనిపోవడం చాలా బాధాకరం. ఆ పిల్లలిద్దరి తల్లితండ్రుల బాధను చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి. ఇదివరకే హాస్టల్ లో గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఇద్దరు అమ్మాయిలపై దాడి చేసారని తెలిసింది. వాళ్ళు ఎవరో పోలీసులు విచారించి పట్టుకోవాలి. అంతే కాకుండా హాస్టల్ లో సెక్యూరిటీ ని బాగా పెంచాలి, గవర్నమెంట్ హాస్టల్ లో చదివే విద్యార్థులు ఇలాంటి సంఘటనలు జరగడం వల్ల భయపడుతున్నారు. వారిలో ఆ భయాన్ని పోగొట్టి భరోసా నింపే బాధ్యత ప్రభుత్వానిదే. ఇప్పటికైనా ప్రభుత్వం శాశ్వత హాస్టల్ భవనాలను నిర్మించాలి' అంటూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడింది.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచాపూర్ లో స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

### విద్యార్థులందరికీ 25 వేల రూపాయలు విలువగల స్పోర్ట్స్ దుస్తుల దాత ఏలేటి రాజారెడ్డి.



**చిన్నకోడూరు, ఫిబ్రవరి 12, అక్షిత న్యూస్:**

చిన్న కోడూరు మండల పరిధిలోని మాచాపూర్ గ్రామంలో స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఏలేటి రాజారెడ్డి మాట్లాడుతూ నేను ఎక్కువగా చదువుకోకపోయినా చదువుకున్న వాళ్ళందరిని చూసి స్ఫూర్తిని పొంది మా గ్రామ విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని కోరుకునేవాన్ని అందుకనే మీకు స్పోర్ట్స్ దుస్తులను అందజేస్తున్నానని తెలియజేశారు మాజీ సర్పంచ్ గాజుల బాబు, మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సౌకర్యాలు అవకాశాలను చేత పట్టుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, దాత రాజారెడ్డిని అభినందించారు రిటైర్డ్ హెడ్మాస్టర్ ఏదుల రాములు, మాట్లాడుతూ మంచి దానగుణము గల ఏలేటి రాజారెడ్డి, విద్యార్థుల అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి ఈ విధంగా 25 వేల రూపాయల విలువగల క్రీడా దుస్తులు పంపిని చేయడం అభినందనీయమని కొనియాడారు, ప్రధానోపాధ్యాయులు జి. జగదీశ్వర్ మాట్లాడుతూ, ఏలేటి రాజారెడ్డి ద్రాతృత్వంతో దయాగుణంతో మన పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు లభించినవి వీటికి మా బాధ్యతగా విద్యార్థులందరూ బాగా చదువుకొని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని ఆకాంక్షిస్తున్నాం,ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పున్నం సురేష్ , రిటైర్డ్ హెడ్మాస్టర్ ఏదుల రాములు గారు, ఉపాధ్యాయ బృందం బూర శ్రీనివాస్, కత్తుల బాపురెడ్డి, బి. రాజయ్య,జే. సత్తయ్య, కే. ప్రకాష్ మొదలగు వారందరూ పాల్గొన్నారు.క్రీడా దుస్తులు పొందిన విద్యార్థులందరూ వారి తల్లదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

**అక్షిత న్యూస్ రాయపర్తి (తొర్రూరు)**

తొర్రూరు మండలం, అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర జంపన్న(14) , గంధం యాకుబ్ (12) అనే ఇద్దరు బాలురు ఊరి చెరువులో ఈతకి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించారు. విషయం తెలుసుకుని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు అమ్మపురంలో వారి మృతదేహాలను సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# ప్రజాపాలన అంటే ఇదేనా




- గురుకులంలో రాలుతున్న విద్యా కుసుమాలు
- సూర్యాపేట ఇమాంపేటలో ఇంకొకరు ఆత్మహత్య
- వరుస ఆత్మహత్య లతో కలవరపడుతున్న తల్లితండ్రులు
- ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆగ్రహం
- రోజు రోజుకు విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని ఆగ్రహం
- సూర్యాపేట గురుకులంలో బాలిక మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట రూరల్ మండలం ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దగ్గుపాటి వైష్ణవి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,హాస్టల్ వార్డెన్



సస్పెండ్ చేయాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు కళాశాల ప్రాంగణంలో జరిగిన ఫేర్ వెల్ పార్టీలో ఉత్సాహంగా పాల్గొన్న వైష్ణవి ,పార్టీ విశేషాలను వీడియో కాల్ ద్వారా తల్లితో సంతోషంగా చెప్పింది.ఏం జరిగిందో ఏమో కానీ రాత్రి 9:30 ప్రాంతంలో విద్యార్థులంతా బయట కూర్చుని కూల్ డ్రింక్ తాగుతున్న సమయంలో రూముకు వెళ్ళిన వైష్ణవి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. వైష్ణవి ఆరోగ్యం బాగాలేదని ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కాలేజ్ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో సూర్యాపేట పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉండే వైష్ణవి తల్లిదండ్రులు వచ్చేలోపే కళాశాల సిబ్బంది వెళ్లిపోయారని, తమ కూతురు మరణం పై అనుమానాలు ఉన్నాయని ,తమ కూతురుని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని వైష్ణవి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టల్లో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి స్థానికంగా హాస్టల్ వార్డెన్లు ఉండకపోవడం నిర్వహణ లోపం వలన ఈ ఘటన జరుగుతున్నట్లు తెలుస్తున్నదని తెలియజేశారు.

# ఇది ముమ్మాటికీ ప్రజా సంక్షేమ బడ్జెట్టే - మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**చిన్నకోడూరు, ఫిబ్రవరి 12, అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ముమ్మాటికీ రాష్ట్రం లోని సబ్బండా వర్గాల ప్రజల సంక్షేమం కోసమే ప్రవేశ పెట్టిన ప్రజా బడ్జెట్ అని చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ లో వున్నా తెలంగాణ రాష్ట్రన్ని అప్పుల కుప్పగా చేసి రాష్ట్రన్ని ఆర్థికంగా 50 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్ళింది అన్నారు. రాష్ట్ర సంపాదను మొత్తన్ని కేవలం కల్వకుంట్ల కుటుంబం, భారాస నాయకులు పోగుచేసుకున్నరన్నారు. శనివారం అసెంబ్లీ లో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను మీసం అభినందించారు. ఆరు గ్యారంటి ల అమలు కోసం 53.196కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ కు 40.080కోట్లు, వైద్య రంగానికి 11.500 కోట్లు, గృహ జ్యోతి కి 2418 కోట్లు కేటాయించి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అన్నిటిని అమలు చేయడానికి కట్టుబడి ఉందని ఈ బడ్జెట్ లెక్కల ద్వారా చెప్పకనే చెప్పారన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలను, ఆశయాలను, ఆకాంక్ష లను ప్రతిబింబిచే విధంగా ఉందనీ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం లో భాగంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ అని 6 గ్యారంటీ లు అమలు చేసి తిరుతమని ధీమా వ్యక్తం చేసారు. ఈ బడ్జెట్ ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,మహిళా ల అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అర్థం అయింది అని అన్నారు. గత భారాస ప్రభుత్వం లో మాత్రం విద్య,వైద్యం ,విద్యుత్, నీటిపారుదల ఇలా అన్ని రంగాలలో తెలంగాణ ఆగమయ్యిందని అన్నిటినీ సరిచేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పై ఉన్నదని అన్నారు, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బి ఆర్ ఎస్ నీ ఈ రాష్ట్రం లో, దేశం లో నామరూపాలు లేకుండా చేసి రాహుల్ గాంధీ గాంధీ గారిని ప్రధాన మంత్రి చేయాల్సినా బాధ్యత తెలంగాణ ప్రజానీకం పై ఉందని దీని కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్దులై పని చేయాలనీ మీసం మహేందర్ తెలియజేసారు,

# కాంగ్రెస్ పార్టీ లో పెరుగుతున్న నామినేటెడ్ పదవుల ఆశావాహులు

## వరంగల్ వ్యవసాయ మార్కెట్ రేసులో కంకల సదానందం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆసియా ఖండంలో అతి రెండవ పెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేసులో కంకల సదానందం గతంలో తెరాస పార్టీలో ఉన్న కొద్దిమంది వ్యవస్థాపకుల్లో కంకల సదానందం ఒకడు పార్టీ స్థాపించిన తొలినాళ్లలోనే క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొని తెలంగాణ లో ఉద్యమం ఉవెత్తున సాగుతున్న క్రమం లో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ తెరాస పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా అప్పుడు కార్పొరేటర్ గా గెలిచినటువంటి కాంగ్రెస్ అభ్యర్థి చింతం రమేష్ కు ముచ్చెమటలు పట్టించినాడు ఆనాటి నుంచి మొన్నటి శాసనసభ సాధారణ ఎన్నికల వరకు తెరాస తీసుకున్నటువంటి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వరంగల్ తూర్పు శాసనసభ్యులుగా ఉన్న ప్రతి అభ్యర్థి కి మద్దతుగా నిలుస్తూ వారు సూచించినటువంటి వ్యక్తులను డివిజన్లలో కార్పొరేటర్లుగా గెలిపించుకుంటూ గతంలో ప్రస్తుతం పిఎసిఎస్ వైస్ చైర్మన్ గా హనుమకొండ మండలం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. 2023 లో జరిగినటువంటి శాసనసభ సాధారణ ఎన్నికల్లో తెరాస పార్టీ ప్రజల పట్ల అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుత వరంగల్ తూర్పు శాసన సభ సభ్యురాలు రాష్ట్ర దేవాదాయ అటవీ ,శాఖ మంత్రి ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



దంపతుల సారధ్యంలో ప్రస్తుత ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ లో పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. ఆనాటి నుంచి నేటి వరకు కొండా దంపతుల ఆదేశం మేరకు పార్టీ 12వ డివిజన్ నుంచి భాద్యునిగా వ్యవహరిస్తూ శాసనసభ ఎన్నికల్లో తన వంతు పాత్రను క్రియాశీలకంగా పోషించినాడు గతంలో కూడా కొండా దంపతులు వరంగల్ తూర్పు నుంచి ప్రాతినిధ్యం వహించినప్పుడు తనకున్న సత్సంబంధాలు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం వారి ఆదేశాల మేరకు తను క్రియాశీలక పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతున్నాడు. ఇదే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నామినేటెడ్ పదవులు చైర్మన్ పదవులు రాష్ట్రస్థాయి పదవులు త్వరలో భర్తీ చేస్తూ పార్టీ క్యాడర్ను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది. ఈ తరహా లోనే శాసనసభ ఎన్నికల్లో క్రియాశీలకంగా పని చేసినటువంటి పార్టీ క్యాడర్ను ఉత్సాహం పెంచేందుకు నామినేటెడ్ పదవుల భర్తీ చేయనున్నట్లు సమాచారం.

# రాయపర్తి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వడ్డె సందీప్

**అక్షిత న్యూస్ రాయపర్తి**

రాయపర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ గా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వడ్డే సందీప్ కుమార్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. సందీప్ కుమార్ ఇంతకుముందు హనుమకొండ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు నిర్వర్తించారు. రాయపర్తి పోలీస్ స్టేషన్లో ఇంతవరకు విధులు నిర్వర్తించిన దేశీని విజయ్ కుమార్ వి ఆర్ వరంగల్ కు బదిలీపై వెళ్లారు.



# సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ధి

## ఎల్ ఓసి చెక్కును అందజేస్తున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

బాధిత అల్లుడు సత్యనారాయణ కి 1,50,000 రూపాయల ఎల్.ఓ.సీ. అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి లింగోజిగూడా డివిజన్ పరిధిలోని అల్తాఫ్ నగర్ కు చెందిన వెంకటే శ్వరరావు కాలేయంకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాబై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ. చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ. పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం. సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం. సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తాను అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి,షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

## పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యములో కళ్యాణి డెంటల్ క్లినిక్ కోదాడ, శరత్ మ్యాక్సీ విజన్ వారి సౌజన్యముతో సోమవారం స్థానిక హుజుర్ నగర్ రోడ్ నందు ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సుబ్బారావు రామారావు పాల్గొని ప్రారంభించారు ఉచిత మెగా కంటి దంత వైద్య శిభిరముకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని. సుమారు 400 వందలమందికి పైగా ప్రజలు పాల్గొని పరీక్షించుకోవటం జరిగింది నిర్వాహకులు తెలిపారు క్యాంపులో పాల్గొన్న వారందరికీ ఉచితంగా పరీక్షలు, స్కానింగ్ లు నిర్వహించి, మందులు అందజేయడం జరిగింది అన్నారుఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ కోదాడ పట్టణ నియోజ కవర్గస్థాయిలో ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని వారు తెలిపారు ఇలాంటి ఫ్రీ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ముఖ్య అతిథులు ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. వైద్యం ఖరీదైన ఈరోజుల్లో ఉచిత వైద్యశిబిరాలకు సహకరిస్తున్న డాక్టర్ కళ్యాణి అంబరీష్, డాక్టర్ శరత్ కుమార్లనుఅ భినందించారుఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ సలహాదారులు సేకు శ్రీనివాసరావు, కోదాడ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవేటి రామారావు,, మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కొండల్ రెడ్డి, మేకల వెంకటరావు, పైడిమర్రి రమేష్, వంగవేటి అంబరీష్, వెంపటి ప్రసాద్, వెంపటి రంజిత్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న వాటి పరిష్కారానికి కృషి చేస్తాం. వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ హైదరనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో పర్యటించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.హైదరనగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీలో స్థానికంగా నెలకొన్న సమస్యలు స్థానిక కాలనీ వాసులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు,స్థానికంగా ఆనుకోని 80 అడుగుల లోతు సెల్లార్ తీయడంవలన రోడ్ మరియు డ్రైనేజ్ వ్యవస్థ క్రుంగిపోవడం వల్ల కాలనీ వాసుల బ్రతుకు దినదిన గండంగా మారిందని,ప్రక్కన వున్న నివాస సముదాయాలు కూడా క్రుంగుతాయేమోనన్న భయాందోళన లతో కాలని వాసులు జీవిస్తున్నారని తెలుసుకున్న జగదీశ్వర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని కన్‌స్ట్రక్షన్ కంపనీ వారు కనీస సంరక్షక భాద్యతలు తీసుకొని స్థానిక ప్రజలకు ఎదురయ్యే ఇబంధులు తొలగించాలని కోరారు,యుద్ధప్రాతిపదికన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించాలని జి.హెచ్.ఎం.సి కమీషనర్,జోనల్ కమీషనర్ ఇతర అధికారులకు తెలియచే



సారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,కూన సత్యం గౌడ్,కొడాలి రవి,కావూరి ప్రసాద్,శ్రీకాంత్,సాద మహేష్,రాజిరెడ్డి, మురళి, మోహన్ రెడ్డి,పరుచూరి వెంకటేశ్వర రావు, కొఠారి వెంకటేష్,మనేపల్లి సాంబశివరావు, రవి, శ్యామ్, వేమూరి సాంబశివరావు గౌతమి నగర్ కాలని వాసులు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు..

# కొత్త కొత్తూరు లో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గ్రామ పరీక్రమ యాత్ర

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

బీజేపీ ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గ్రామ పరీక్రమ యాత్ర నేలకొండపల్లి మండలంలో కొత్త కొత్తూరు గ్రామలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా చావా కిరణ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతుల కిసాన్ సామాన్ నిధి నుంచి రైతులకు ఎకరానికి 6000 రూపాయలు యూరియా డిఏపి పై సబ్సిడీ సూక్ష్మ యాంత్రికరణ పరికరముల గురించి నానో యూరియా గురించి ఫసల్ బీమా అమలు గురించి మరెన్నో పథకాలను రైతులకు వివరించారు.స్వవలంబన కోసంవివిధ కేంద్ర పథకాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. దేశంలోనిరైతులు స్వాధికారత్ సాధించి గ్రామీణ భారత్ సుభిక్షతే మన మోడీ ఆశయం అని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం గోపుజ కార్యక్రమం ట్రాక్టర్ యంత్రానికి పూజలు నిర్వహించారు. రైతులు కళ్యాణం నాగేశ్వరరావు మాలోతు హనుమాలను కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ ఆధ్వర్యంలో వారికీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో




కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసాని సీతారములు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మన్నె రాధాకృష్ణ మండల ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్ సూరేపల్లి జ్ఞానరత్నం మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు సయ్యద్ మోహినూద్దీన్ నాయకులు గురిజాల వీరబాబు కందరబోయిన గోపి బాజా రామకృష్ణ కందికొండ రమణ రామకృష్ణ చారి సురేపల్లి ప్రసాద్ ఉప్పు శ్రీను నాగుల్ మీరా వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో ప్రసాద్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి ప్రగతి నగర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రసాద్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని హంగులతో ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ 150 పడగల ఆసుపత్రి ని ప్రసాద్ ఆసుపత్రి యాజమాన్యం ఏర్పాటు చేసిందని... ప్రస్తుతం నాచారం తదితర ప్రాంతాల్లో కూడా వారి సేవలు అందుతున్నాయని తెలిపారు ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ఏ కార్యక్రమానికైనా అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం నగరం చుట్టుపక్కల నాలుగు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం చేయబోతున్నట్లు ప్రకటించింది అయితే నిబంధనలకు విరుద్ధంగా ఆ ప్రణాళికలు ఉండడంతో వాటిని మార్చి నిబంధనలకు అనుగుణంగా ఆసుపత్రిలో నిర్మాణం చేపడతామన్నారు.గాంధీ ఆసుపత్రిలో పేరున్న నాయకులు వైద్యం తీసుకున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎలా ఉండబోతుంది అన్న పాత్రికెయుల ప్రశ్న కు ఆయన స్పందితూ ప్రభుత్వాసుపత్రిలో కూడా మేము వైద్యం తీసుకుంటాము .మా నాన్న ఎమ్మెల్యే గా ఉండి గాంధీ ఆసుపత్రిలో వైద్యం తీసుకున్నారు. నేను తీసుకుంటాను అని ఆయన సమాధానం ఇచ్చారు..ఈ కార్యక్రమం లో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ,మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీ నవీన్ రావు, పాల్గొన్నారు.

